# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శుక్రవారం 30, జనవరి 2026 16 పేజీలు






## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ. 2 కోట్ల పైనే

రూ. 2,31,31,984 సమకూరిన ఆదాయం

వివరాలు వెల్లడించిన దేవస్థానం ఈవో దామోదర్ రావు

భద్రాచలం ప్రభాత వార్త

2వ పేజీలో...



# కుంచపర్తిలో.. భూ కుంభకోణం

## రెవిన్యూ యంత్రాంగం చేతివాటం

## నిబంధనలకు తూట్లు పాడిచి న రెవిన్యూ

## “రూ30 కోట్లు విలువగల భూమి స్వాహా

సత్తుపల్లి జనవరి 29 ప్రభాత వార్త : అన్నీ హక్కులు ఉండి సెంటు భూమి రికార్డుల లో ఎక్కించడానికి కార్యాలయం చుట్టూ రోజులు , నెలలు సంవత్సరాలుతరబడి తిప్పించుకునే అధికారులు కాసులకు కక్కుర్తి పడి నిబంధనలకు తూట్లు పొడిచి విరుద్ధంగా ఏకంగా గ్రామకంఠం భూమిని దాదాపు 100 ఎకరాల పైగా రికార్డుర్లోకి ఎక్కించి భూకుంభ కోణానికి రెవెన్యూ శాఖ తెర లేపింది. ఈ భూ కుంభకోణానికి గతంలో పనిచేసిన రెవిన్యూ అధికారులు లక్షల రూపా యలు మింగేసి నిబంధనల విరుద్ధంగా భూపట్టాలి చ్చేశారు. వివరాలు ప్రకారం ఏం సూరు మం డలం కుంచపర్తి రెవెన్యూలో రికార్డుల్లో తాత ముత్తా తలు నాటి గ్రామకంఠం నాలుగు సర్వే నెంబర్ల లో 163 ఎకరాల విస్తీర్ణం ఉంది, ఇట్టి భూమిపై కొందరుబలవంతులు కన్నేసి లక్షలాది రూపా యలు రెవిన్యూ అధికారులకు కట్టబెట్టి వారిని లోబర్చుకొని రికార్డులోకి అక్రమంగా ఎక్కించుకున్నారు.

2వ పేజీలో...



రాహుల్‌గాంధీతో జేష్ఠ సత్యనారాయణ చౌదరి

అశ్వారావుపేటప్రభాతవార్త

నిబద్ధతగల కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో కించిత్‌గౌరవం ఉండదని, నమ్ముకుని పనిచేస్తే గొంతులు కోసేస్తారని సీనియర్ నాయకులు జేష్ఠ సత్యనారాయణచౌదరి కన్నీటిపర్యంతమయ్యారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు కనీసం ఒక సీటుకూడా ఇవ్వకపోవడం పట్ల గురువారం ఆయన తీవ్రంగా స్పందించి భోరున విలపించారు. కొందరు పత్రికలవారిముందర ఆయన తన మనోగతాన్ని పరిచారు.

2వ పేజీలో...

# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే.. గొంతు కోస్తారు

నాతో వెట్టిచాకిరీ చేయించుకుని నట్టేట ముంచారు

కార్యకర్తలారా తస్మాత్ జాగ్రత్త

నాలా మీ జీవితాలు నాశనం చేసుకోవద్దు

సీనియర్ నాయకుడు జేష్ఠ ఆక్రందన

2004 నుంచీ ఈ పార్టీ మనుగడకోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి పనిచేస్తున్నానని, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా సత్తుపల్లి నుంచి విడివడి అశ్వారావుపేట ఏర్పడిన దశలో పార్టీకి కనీసం నిలువనీడలేని స్థితిలో తానందించిన సేవలను తానిప్పుడు చెప్పుకుంటే ఆత్మస్తుతి లా అనిపించినప్పటికీ., ప్రస్తుత



2వ పేజీలో...

# కంది చేనుకి కొత్త వారసులు

ఆ భూమి మాదేతరాలు గా సాగు చేసుకుంటున్నాం

రైల్వే లైన్ నిర్వాసితులకు స్వాధీనం చేసుకున్నారు

ఇప్పుడు కందిచేను పేరుతో కబ్జా చేశారు

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త జనవరి 29

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో అత్యంత వివాదాస్పద స్థలంగా వార్తల్లో నిలుస్తున్న కంది చేను కథ కొత్త మలుపు తిరిగింది. సమితి సింగారం రెవిన్యూ లోని సర్వే నంబర్ 314 కి చెందిన సదరు భూమి మాదే అంటూ తాజాగా కొత్త వారసులు

# ఏకలవ్యలో నియామకాలపై అభ్యర్థుల ఆందోళన

కొత్తగూడెం,జనవరి 29 ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీ ప్రక్రియలో అవకతవకలు

అనుభవజ్ఞులైన అభ్యర్థులకు అన్యాయం....

ఏక పక్షంగా కాదు...

నిష్పక్షపాతంగా ఎంపిక చేయాలి...

అర్హులైన వారికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి...




2వ పేజీలో...

# కుంచపర్తిలో "భూకుంభకోణం

**(మొదటి పేజీ తరువాయి..)**

1958 నుంచి 1963 సంవత్సరం వరకు రెవెన్యూ రికార్డుల్లో గ్రామ కంఠం భూమిగా కొనసాగుతూ వస్తుంది. రెవెన్యూ అధికారులకు కొందరు లక్షల రూపాయలు ముట్టజెప్పి దొంగ పాస్ పుస్తకాలు పొందటంతో గ్రామస్తులు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయటంతో ఈ భూ కుంభ కోణం తెరపైకొచ్చింది.

**12 మంది90 ఎకరాలు హక్కుదారులు...**

మండలంలోని కుంచపర్తి రెవెన్యూ పరిధిలో కుంచ పర్తి గ్రామానికి చెందిన 12 మందికి, నాలుగు సర్వే నెంబర్లలో గల 90 ఎకరాల భూమి నాటి భూస్వాములైన గొట్టిపర్తి వెంకటేశ్వరరావు అన్నదమ్ముల దగ్గర 1958లో కొనుగోలు చేసుకుని1963 వరకు రెవెన్యూ రికార్డుల్లో వస్తున్నారు. రావి గోపయ్య, రావి వెంకయ్య ,చెముట నాగయ్య, దేశ బోయిన రాఘవులు, వీరు 36 ఎకరాలు కొన్నారు. అలాగే దాయక రాఘవులు,గాదె బసవయ్య, గాదె కోటయ్య లు ఆరు ఎకరాలు కొన్నారు. రాయల గోపయ్య, ఆర్ లక్ష్మయ్యలు, 12 ఎకరాలు కొన్నారు. వల్లభనేని పెదరాగవయ్య, చినరాగవయ్య లు 30 ఎకరాలు కొనుగోలు చేశారు. , మద్ది రెడ్డి చెన్నారెడ్డి ఆరెకరాలు కొనుగోలు చేశారు. పై 12 మంది 1958 నుంచి 1963 వరకు రికార్డుల్లో వస్తున్నారు. పూర్వం వీరు కొనుగోలు చేసిన సర్వే నంబర్లలోభూహక్కుల రికార్డులు ఆధారంగా పహానీలో వస్తున్నారు. పటేల్ పట్వారి వ్యవస్థ కాలంలో క్రమేపి ఈ పేర్లు రికార్డులలో తారుమారు చేయటంతో భూమి కొనుగోలు చేసిన అసలు హక్కుదారులు న్యాయస్థానాలని ఆశ్రయించారు.

**గ్రామకంఠం సర్వే నెంబర్ల లో 163 ఎకరాలు...**

కుంచ పర్తి రెవెన్యూలోని పరిధిలోని కుంచపర్తిగ్రామ సర్వే నెంబర్లు అయినా 90 నెంబర్ లో 1828 ఎకరాలు, 91 లో 13505 ఎకరాలు, 93 లో 521 ఎకరాలు, 94 లో 3 30 ఎకరాలు చొప్పున ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెప్తున్నాయి. ఇట్టి గ్రామ కంఠం భూమిరెవెన్యూ రికార్డులు లెక్కల ప్రకారం ఉన్నప్పటికీ కొందరు అక్రమార్కులు కన్నేసి రెవెన్యూ యంత్రాంగానికి కాసులు వేర జూపి దాదాపు తొమ్మిది మంది 50 ఎకరాలకు పైగా దొంగ పాస్ పుస్తకాలు పొందినట్లు ప్రచారం జరుగుతుంది.

**రేపటి నుండి మరిన్ని వివరాలు ఇవ్వనున్నాం.సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్...**

ఏంసూరు మండలం కుంచపర్తి లో కోట్లాది రూపాయల విలువైన సుమారు 100 ఎకరాల పైన ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవటంపై గురువారం ప్రభాతవార్త కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఎలా సంక్రమించాయో పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల స్థాయిలో భూ సమస్యలు పై ఫిర్యాదులు అందిన ప్రదేశాలనుఎంజాయ్మెంట్ సర్వే జరిపించి న్యాయబద్ధంగా పాస్ పుస్తకాలు పొందిభూములు అనుభవిస్తున్న ఉన్న రైతులను గుర్తిస్తామని, నిబంధనలకిరుద్ధంగా పాస్ పుస్తకాలు పొందిన వారిని గుర్తించి అట్టివారి పుస్తకాలను రద్దు చేస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్‌ని నమ్ముకుంటే గొంతు కోస్తారు

**(మొదటి పేజీ తరువాయి..)**

అధ్వాన్న కలుషిత రాజకీయాల నేపధ్యంలో కూడా తాను చేసిన కృషిని చెప్పుకోపోతే ఆత్మద్రోహం కూడా అవుతుందని జేష్ఠ ఆవేదన వ్యక్తం చేశారు. 2004 నాటి ఎన్నికల్లో నాడు జలగం వెంకటరావు విజయం కోసం తనవంతు శ్రమ అందించినప్పటికీ.,ఏ కాంట్రాక్టులకో ఇంకేదో లబ్ధిని ఆశించలేదని, తన జేబులో డబ్బులు ఖర్చుచేసి కార్యకర్తను నిలిపానని, అలానే 2009లో మిత్రసేనకు టికెట్ ఇప్పించడం కోసం ఎంపి రేణుకాచౌదరి ఆశీస్సులతో పనిచేసి ఎన్నికల్లో గెలవడం జరిగిందని, 2009 నుంచి 2014 మధ్యలోనూ తానెప్పుడూ ఒక్క రూపాయి సంపాదించుకో లేదన్నారు. తదుపరి పర్యవసానాల్లో 2014 నుంచీ 2023 అంటే దాదాపు తొమ్మిదేళ్లపాటు ఇక్కడి కాంగ్రెస్ పురోగతికి దిక్కూదివాణం లేని క్లిష్టస్థితిలో సయితం కేవలం పార్టీ అభిమానంతో తాను తనతోపాటు ఒకరిద్దరు మాత్రమే నాయకత్వాన్ని సాగినస్తూ కార్యకర్తలను నిలుపుకున్న విషయాన్ని ఆయన గట్టిగా గుర్తుచేశారు. ఇక 2023 నాటి ఎన్నికల్లో తాను రాష్ట్రస్థాయిలో తనదైన పాత్రపో షించి జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ నుంచి కూడా ప్రశంసలు పొందానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదయాత్రలో పాలుపంచుకున్నానని, ఈ సమయంలో సభ్యత్వ నమోదు కోసం తానుపడ్డ యాతన గుర్తొస్తే ఏడుపొస్తున్నదన్నారు. ఎటువైపునుంచీ కనీస ఆర్థికసాయం అందలేదని, అసలు తానావైపుగా ఆలోచించకుండా సొంత డబ్బుతో ఈ నమోదు విజయవంతంగా పూర్తిచేశానని చౌదరి వాపోయారు. 2023 సాధారణ ఎన్నికల్లో పార్టీ తనకు భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించినప్పుడు కూడా తానెంతగా నలిగిపోయానో తనకే తెలుసునని ఆయన వివరించారు. ఇన్నేళ్ళ సేవలకు ఎప్పుడూ తాను పార్టీ నుంచి ఏదీ ఆశించకుండా చమటోడిస్తే., ఈరోజున అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఒక్క కౌన్సిల్ నుంచి పోటీచేసే అవకాశం ఇవ్వరా...,ఇదేనా న్యాయం..,ఇదేనా ధర్మం..,అంటూ నిగ్గదీశారు. ఇక్కడున్న 22 వార్డులకు గానూ.,ఐదు సిగ్మెంట్లు మాత్రమే జనరల్ గా రిజర్వ్ అయితే ఇందులో ఏకంగా 4 సిగ్మెంట్లును ఓసి అబ్యర్థులకు కేటాయించకుండా ఇతరవర్గాలకు పీటలు వేయడం ఎంతవరకూ సబబో పార్టీ చెప్పాలన్నారు. తాను నోరు తెరిచి ఒక సీటు అడిగానని, రిజర్వేషన్లు ఖరారు కాగానే లిఖితపూర్వకంగా పార్టీకి దరఖాస్తు చేశానని, అంతేకాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రులు.,పార్లమెంట్ సభ్యులు, ఇతరత్రా కీలక పార్టీ కేంద్రాలన్నింటివద్దా నిలబడి అబ్యర్థించినా కనీస కనికరం లేకుండా ఈరోజున మున్సిపాలిటీలో పోటీ చేసే అవకాశాన్ని ఇవ్వకుండా వెలివేశారని నొచ్చుకున్నారు. పార్టీయావత్తూ ఉనికి లేని స్థితిలో కరోనా కష్టకాలంలో తానొక్కడినే ప్రజలకు ప్రాణాలు తెగించి సేవలందించానని, కనీసం ఆ పుణ్యం కూడా తనకు ఈరోజున దక్కలేదని నిర్వేదాన్ని వ్యక్తం చేశారు. ఇతర పార్టీల ప్రముఖులు ఎన్నో సందర్భాల్లో తనను వారి పార్టీలోకి మారమని అడిగినా ఒప్పుకోకుండా అమాయకంగా ఇందులోనే ఉండి ఊడిగం చేసినందుకు తనకు తగిన శాస్తే జరిగిందని, నిజాయితీకి కట్టుబడి ఈ కాంగ్రెస్‌లో పనిచేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని తాను ప్రతీ ఒక్కరికీ హితవు పలుకుతున్నానని ఆయన అనడం గమనార్హం.

# ఏకలవ్యలో నియామకాలపై అభ్యర్థుల ఆందోళన

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతున్నాయని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్,మాట్రన్ పోస్టులకు సంబంధించి గత కొంతకాలంగా సేవలు అందిస్తున్న అనుభవజ్ఞులైన అభ్యర్థులకు తగిన న్యాయం జరగడం లేదని వారు ఆరోపిస్తున్నారు.స్కూల్ ల ప్రారంభమైనప్పటి నుంచి పనిచేస్తున్న వారు ఉన్నారు.ఈ నోటిఫికేషన్ తో మా జీవితాలు, కుటుంబం,పిల్ల భవిష్యత్తు మరిది ఆశతో ఉన్నటువంటి వారికి తగిన న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం రీజియన్ పరిధిలోని ఎనిమిది గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యా సంవత్సరం 202324కు సంబంధించి పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు కోరగా, అప్పటి ప్రాజెక్ట్ ఆఫీసర్స్ పని చేసిన ప్రతీక్ జైన్ గత కొంత కాలంగా పని చేస్తున్న అనుభవం కలిగినా వారికే అవకాశాలు ఇవ్వాలి చెప్పగా, ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టు ఆఫీసర్ మళ్ళీ తాజాగా తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేయడం జరిగింది.అయితే ఈ జాబితాలో ఇప్పటికే పాఠశాలల్లో పనిచేస్తూ అనుభవం కలిగినా అభ్యర్థుల పేర్లు పక్కన పెట్టడం,కొత్తగా దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన విద్యార్థులకు నిరంతరం సేవలందిస్తూ,విద్యాలయాల వసతుల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న తమను పక్కన పెట్టడం అన్యాయమని అభ్యర్థులు వాపోతున్నారు.అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో అయినప్పటికీ,అనుభవం, సేవా కాలం,పనితీరును,విద్య అర్హత,పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.తాత్కాలిక మెరిట్ జాబితాపై అభ్యంతరాలు తెలపడానికి అవకాశం కల్పించినప్పటికీ,అవి నిష్పక్షపాతంగా పరిశీలించబడతాయా? లేకపోతే ముందే నిర్ణయించిన జాబితానే ఖరారు చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత అనే నిబంధనను కచ్చితంగా అమలు చేస్తూ,ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న అభ్యర్థులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ నియామకాల్లో పారదర్శకత పాటించాలని, అర్హులైన వారికి అవకాశం ఇవ్వాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,నిజంగా అర్హులైన, అనుభవం ఉన్న అభ్యర్థులకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రీజనల్ కోఆర్డినేటర్ ఆఫీసర్స్ వివరణ:**

భద్రాచలం ఐటీడీఏ ఆర్ సి ఓ అరుణ కుమారి ఇచ్చిన వివరణ ప్రకారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఉద్యోగ నోటిఫికేషన్ వేపడుతున్న ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ ఉద్యోగాలకు సర్టిఫికేట్ మెరిట్ ఆధారంగా 1:3 విధంగా మేము వెరిఫికేషన్ చేస్తుంటానం,అనుభవంతులను తీసుకోవాలని నోటిఫికేషన్లో ఇటువంటి నియమాలు లేవు, ఉద్యోగ అర్హతను బట్టి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేస్తున్నాము.ఈ నివేదిక ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కి పంపిస్తాము తదుపరి నిర్ణయం తనదే అన్ని తెలపడం జరిగేనది.

# కంది చేనుకి కొత్త వారసులు

**(మొదటి పేజీ తరువాయి..)**

తెరపైకి వచ్చారు. మండల పరిధిలోని మద్దులగూడెం గ్రామానికి చెందిన కొమరం ముత్తయ్య, కొమరం వెంకటయ్య, శ్రీరాములు కుటుంబాలకు చెందిన పలువురు కంది చేను లో గురువారం పాకలు వేసుకునేందుకు సిద్ధమయ్యారు. సదరు భూమి కి నిజమైన వారసులం మేమే అని చెపుతున్న మద్దులగూడెం వాసులు కబ్జా కు ముందు రైల్వే లైన నిర్వాసితులకు ఇస్తున్నాం అంటూ రెవెన్యూ అధికారులు తమ అధీనం లో ఉన్న భూమిని బలవంతం గా లాక్కున్నారని ఆరోపిస్తున్నారు. ఐదున్నర ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించి ప్రభుత్వ భూమి గా బోర్డు పెట్టిన రెవెన్యూ అధికారులు ఎవరో కబ్జా చేసి రియల్ వ్యాపారం పేరుతో ప్లాట్లు చేసి అమ్ముకుంటుంటే చోద్యం చూస్తున్నారని కొమరం శ్రీరాములు అధికారుల తీరుపై మండిపడ్డారు. కబ్జా దారులు నిన్నటి వరకు కంది సాగు చేస్తుంటే ఏ చర్యలు తీసుకోలేదని అందుకే మా భూమి మేమే సాగు చేసుకుంటామని తెలిపారు. తరతరాల గా మద్దులగూడెం కొమరం వారి కుటుంబాలకు హక్కు గా ఉన్న భూమి ప్రభుత్వం ప్రజాప్రయోజనం పేరుతో తీసుకుని పరాయి పాలు చేసిందని ఎట్టి పరిస్థితుల్లో భూమి వదిలే ప్రసక్తి లేదని కొమరం లింగమ్మ, శాంతమ్మ లు ప్రభాత వార్త కు తెలిపారు. తొగ్గూడెం గ్రామానికి చెందిన వ్యక్తులు అక్కడి నంబర్లతో మా ప్రాంతంలో కబ్జా చేస్తుంటే అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడలేదని , కళ్ళ ముందే మా భూమి కబ్జా జరుగుతుంటే ఇన్నాళ్ల అధికారులు స్వాధీనం చేసుకుంటారని చేశామని వారి చర్యలు లేవు కాబట్టి మా భూమి మేమే తీసుకుంటున్నామని వారు తెలిపారు. తమ కుటుంబాలు ఇదే భూమిని నమ్ముకుని నిన్న, మొన్నటి వరకు జీవనం సాగించిన తమకు ఇకపై ఇదే ఆధారం అని స్పష్టం చేశారు. మొత్తం మీద అధికారుల నిరక్ష ృష్ల పోకడ తో ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన భూమి ప్రయివేటు వ్యక్తుల చేతిలో ఆట వస్తువుగా మారిపోయింది.

# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ. 2 కోట్ల పైనే

**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో గల హుండీ ద్వారా సమకూరిన ఆదాయాన్ని గురువారం చిత్రకూట మండపంలో తెరిచి లెక్కించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు మాట్లాడుతూ... హుండీల ద్వారా రూ. 2,31,31,984 సమకూరిందని, అదేవిధంగా 56 గ్రాముల బంగారం, 1400 గ్రాముల వెండి సమకూరాలని తెలిపారు. హుండీలలో విదేశీ కరెన్సీ అయిన యూఎస్ డాలర్ 544, సింగపూర్ 10, ఆస్ట్రేలియా 25, యూరప్ 30, సౌత్ ఆఫ్రికా 750, కెనడా 10, ఫిలిపీన్స్ 100, థాయిలాండ్ 20, మలేషియా 02, నైజీరియా 2400, కెన్యా 100,యూఏఈ 105, ఖ్యాటర్ రియాల్స్ 02, ఒమాన్ బైజ 100 సమకూరాయని వెల్లడించారు. హుండీలను చివరిసారిగా 2025 నవంబర్ 19వ తేదీన లెక్కించడం జరిగిందని తెలిపారు.

# వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, జనవరి 29, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థం ఫలితాలపై సమీక్షి స్తూ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈసీఆర్ ప్రారంభించిన మొదటి వారం నుండి విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, ఇది పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు. రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.

## ముచ్చర్ల బీసీ కాలనీలో పారిశుద్ధ్య పనులు

**పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం ముచ్చర్ల సర్పంచ్ లూసి**

కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం ముచ్చర్ల బీసీ కాలనీలో గురువారం పారిశుద్ధ



పనులనుసర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యం లో పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. సైడ్ కాలవలు వెంబడి పెరిగివున్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లూసి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతుందని అన్నారు. పారిశుద్ధ్యమే ప్రగ తికి నాంది అన్నారు. పంచాయితీలో పారి శుద్ధ్యనికి ప్రాధాన్యత నివ్వడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, స్థానికు లు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల పటిష్ఠతకు కార్యాచరణ సిద్ధం

**సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ పి. ఆంజనేయులు వెల్లడి**

తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగపరచడం కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టిందని, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి. ఆంజనేయులు అన్నారు. శ్రీలక్ష్మి మండల సమాఖ్య ఆధ్వర్యంలో రెండు రోజులుగా శిక్షణా కార్యక్రమం జరుగుతుండగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ




డ్వాక్రా సభ్యులు ప్రతినెలా పుస్తక నిర్వహణ, సెర్ప్ సీఈఓ దివ్యరాజన్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, భవిష్యత్తులో గ్రామ సమాఖ్యల ద్వారా వ్యాపార ప్రణాళికలు రచించేందుకు సిద్ధమవుతున్నాయన్నారు. ఇందు కోసం సమైక్య సభ్యులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసం శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ఐకెపి ఏపిఎం రవికుమార్ మాట్లాడుతూ గ్రామ సంఘాలు అభివృద్ధి చెందితేనే సెర్ప్ ఫలాలు లభిస్తాయని అందుకోసం గ్రూప్‌లోని ప్రతి సభ్యురాలు కృషి చేయాలని కోరారు. సెర్ప్ నుండి తీసుకున్న ఋణాలు సకాలంలో చెల్లిస్తేనే ఏ గ్రేడ్ సంఘాలుగా తయారవుతాయని గుర్తు చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన నజీమా బేగం, లక్ష్మిలు సీఆర్‌పీలు వ్యవహరించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు ఐ. స్వప్న, కార్యదర్శి కృపారాణి, కోశాధికారి త్రివేణి, అకౌంటెంట్ స్వాతి, సిసిలు భారతి, సీతాభద్రమ్మ, నిర్మల, అస్మత్, సాయమ్మ, సోంబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులుగా ఎంపికైన సభ్యులను సన్మానించారు.

## నిషేధిత గంజాయి దహనం 7 కోట్ల 96 లక్షల నిషేధిత గంజాయిన దహనం చేసిన పోలీసులు

కొత్తగూడెం క్రైమ్, జనవరి 29 ప్రభాతవార్త:
జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజీల నిషేధిత





గంజాయిని బుధవారం మరియు గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ఎన్డిపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డిసిఆర్బీ సిఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో తల్లాడ మండల ప్రతిష్ఠ పెంచండి

**క్రీడాకారులకు ఎంపిడిఓ, తహశీల్దార్ విజ్ఞప్తి**

తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త
మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో గెలిచి, తల్లాడ మండల ప్రతిష్ఠ పెంచాలని ఎంపిడిఓ ఎస్. శ్రీధర్‌రాజు, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి కోరారు. డాన్‌బాస్కో పాఠశాలలో సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా గుర్తింపు లభించడంతో పాటు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మండల స్థాయిలో విజయం సాధించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ జిల్లా స్థాయిలో కూడా క్రీడల్లో రాణించి తల్లాడను జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగడ సురేష్‌బాబు, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మర్సకట్ల ఇందిర, పీడీలు పాల్గొన్నారు.






## మూకమామిడి ప్రాజెక్టులో విషాద ఘటన:

**చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు**

ములకలపల్లి జనవరి 29 ప్రభాతవార్త :
మండల పరిధిలోని మూకమామిడి ప్రాజెక్టులో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. సరదాగా చేపల వేటకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఈ ఘటనతో మొగారాలగుప్ప గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగారాలగుప్ప గ్రామానికి చెందిన తానం రాజేష్ (21) గురువారం ఉదయం చేపల వేట కోసం మూకమామిడి ప్రాజెక్టుకు వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. తోటి వారు గమనించి కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రాజెక్టు వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. స్థానిక గజఈతగాళ్ల సాయంతో యువకుడి ఆచూకీ కోసం నీటిలో ముమ్మరంగా గాలిస్తున్నారు. కుమారుడు కళ్లముందే గల్లంతవడంతో రాజేష్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈతగాళ్ల సాయంతో వెతుకులాడిన ఫలితం లేదు. తండ్రి తానం రాంబాబు పిర్యాధు మేరకు ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ..

**వ్యక్తి మృతి...**

సత్తుపల్లి జనవరి 29 ప్రభాతవార్త



మండల కేంద్రమైన సత్తుపల్లి రింగ్ సెంటర్ వద్ద చిరు వ్యాపారస్తుడు నీ లారీ ఢీకొట్టటంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారంజరిగింది. స్థానికుల పోలీసులువివరాలు ప్రకారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పొదిలి నారాయణరావు ( 59) రోల్డ్ గోల్డ్ చిరు వ్యాపారం గ్రామాల్లో తిరిగిచేసుకుని జీవిస్తూ ఉంటాడు. గురువారం వ్యాపార పని నిమిత్తం సత్తుపల్లి నుండి ద్విచక్ర వాహనంపైతిరిగి కాకర్ల పల్లి ఇంటికి వెళుతుండగా పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ వద్ద వెనుక నుండి కంటైనర్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పొదిలి నారాయణ లారీ వెనుక చక్రాల కింద పడటంతో తల నుజ్జునుజ్జుఅయిఅక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ముగ్గురు సంతానం ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు. సంఘటన ప్రదేశం వద్దకు 108 సిబ్బంది వచ్చి ప్రాథమిక చికిత్స చేయటానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయేటప్పటికి మృతునికవాన్ని ఏరియా హాస్పటల్ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిత్యం ఈ ప్రధాన సెంటర్ లో వాహనాలతో పాటు ప్రజలు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ బాధ్యత గల కానిస్టేబుళ్లు ఎవరూ లేకపోయేటప్పటికి తరచూ ప్రమాదాలుజరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు గమనించి ఒక కానిస్టేబుల్ ని ఇక్కడ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## వీధి కుక్కలను చంపడం నేరం

నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త :
స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం కుక్కల, కోతుల సామూహిక హత్య నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి బి. అఖిల మాట్లాడుతూ కుక్కలను చంపడం చట్ట విరుద్ధమన్నారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ నిబంధనల ప్రకారము శిక్షించే అధికారం ఉందన్నారు. వీధి కుక్కలను చంపకుండా వాటి సంఖ్యను తగ్గించేందుకు స్టెరిలైజేషన్ మార్గమని అన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - కాంప్లెక్స్ ఉపాధ్యాయుల శిక్షణలో జేపీసీ నాయకుల పిలుపు

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ~చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని జేపీసీ నాయకులు పిలుపునిచ్చారు.భద్రాచలంలోని పీఎం శ్రీ ఎస్.ఎన్.ఎం. జడ్పీ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న కాంప్లెక్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జేపీసీ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఉపాధ్యాయ వృత్తి తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలంటే చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం కావడం అత్యవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు చలో ఢిల్లీ కార్యక్రమంలోని ప్రధాన డిమాండ్లను ఉపాధ్యాయులకు వివరించారు.ప్రధానంగాటెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, ఎన్పీఎస్/ యుపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,నీప్ -2020 ను పూర్తిగా ఉపసంహరించాలని,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని,పాఠశాలల విలీనాలు, మూసివేతలు తక్షణమే ఆపాలని,ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ వృత్తి గౌరవం, భవిష్యత్ భద్రత కోసం ఈ ఉద్యమం కీలకమని, ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పాల్గొని పోరాటాన్ని బలోపేతం చేయాలని జేపీసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు ధనికొండ శ్రీనివాసరావు, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జయబాబు, టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, ఏటిఏ జిల్లా అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నవ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల నుండి వాష్ రూమ్స్ ఏర్పాటు అభినందనీయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల లో వాష్ రూమ్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్ అన్నారు. పాఠశాలలో వాష్ రూమ్ ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పీవీ గీతా జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పాఠశాలకు నవ అధించిన సహకారల గురించి ప్రస్థావిస్తూ, విద్యార్థులకు నవ అధింస్తున్న సదుపాయలను అభినధించారు. అనంతరం నవ లిమిటెడ్ సిఎస్ఆర్ హెడ్ సి హెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు, ప్రయోగ పరికరాలు అందించామని అన్నారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యయులను నియమించామని



పేర్కొన్నారు. అలాగే విద్యరులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేశారు. 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్రూమ్స్ హ్యాండ్ వాష్ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ ప్రసాద్,అసిస్టెంట్ మేనేజర్ సివిల్ కరుణాకర్ సి ఎస్ ఆర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్ చొరవతో రహదారికి మరమ్మత్తులు

## - సర్పంచ్‌ని అభినందించిన గ్రామస్తులు, వాహనదారులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ చొరవ తో ఆ గ్రామ పంచాయతీలో ఉన్న గుర్రాలబైలు గ్రామంలో ఆర్ అండ్ బి రహదారిపై ఉన్న గోతులకు మరమ్మత్తులు నిర్వహించారు రెండు సంవత్సరాలుగా పాత నారాయణరావుపేట గుర్రాలబైలు



గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారిపై పెద్ద గోతులు ఏర్పడి పలు వాహన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి ఇటీవల నారాయణరావుపేట సర్పంచిగా ఎన్నికైన కల్లూరి ఆదినారాయణ కొంతమంది గ్రామస్తుల సహకారంతో తన సొంత ఖర్చులతో రహదారిపై ఉన్న గోతులకు కాంక్రీట్ నిర్మాణంతో మరమ్మతులు చేశారు జెసిబి సహాయంతో సుమారు 35 వేల



రూపాయలను ఖర్చు చేసి ఈ మరమ్మత్తులు చేశారు గోదావరి వరదలు సమయం లో భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరి ప్రధాన రహదారి బ్లాక్ అవడంతో భద్రాచలం నుండి చర్ల వెళ్లే ప్రయాణికులు గుర్రాలబైలు మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది అట్టి రహదారి గోతులు మయంగా ఉండడంతో స్పందించిన సర్పంచ్ వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గోతులకు కాంక్రీట్ తో మరమ్మత్తు పనులు చేశారు దీంతో ఆ గ్రామస్తులతో పాటు వాహనదారులు స్థానికులు సర్పంచ్ కృషిని అభినందించారు ఈ మరమ్మత్తు పనులకు కొమరం బాలకృష్ణ కల్లూరి బాలరాజు కొమరం రాజు భూదేరావు కల్లూరు శీను చిన్న బాబు తదితరులు సహాయ సహకారాలు అందించారు.

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం. ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం చిన్నబండి రేవు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండి రమేష్ (33) ఇటీవల మృతి చెందాడు మృతుని కుటుంబానికి దుమ్ముగూడెం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మరియు మృతుడు రమేష్ తో చదివిన పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి



గురువారం ఆర్థిక సహాయాన్ని అందించారు చిన్నబండిరేవు గ్రామంలో రమేష్ దశదిన కర్మకు హాజరైన మిత్రులు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు దుమ్ముగూడెం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు 27 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా 2006 2007 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ మరో 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించారు చిన్న వయసులోనే రమేష్ మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబానికి అన్ని విధాల అండదండలుగా ఉంటామని పలువురు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# మైనర్లూ.. వాహనాలు నడపకండి

## - తల్లిదండ్రులూ.. మీ పిల్లలను వాహనాలు నడపనివ్వకండి

## - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :




మైనర్లకు వాహనాలు ఇచ్చి నడపనివ్వడం వారి ప్రాణాలతో పాటు వారి భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెట్టడమేనని భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య తల్లిదండ్రులను హెచ్చరించారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొర్రాజుల గుట్టలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని, విద్యతో పాటు జీవన నైపుణ్యాలు, రోడ్డు భద్రత వంటి అంశాలను కూడా ఆచరణలో పెట్టాలని సూచించారు. మైనర్ వయస్సులో వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలు ప్రమాదాలకు దారి తీసి కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై చట్టబద్ధమైన కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై కఠిన పర్యవేక్షణ వహించి, చట్టాలను గౌరవించేలా వారికి సరైన మార్గనిర్దేశనం చేయాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ, విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు లేదా సైకిల్ తొక్కేటప్పుడు ఎడమ వైపునే వెళ్లాలని సూచించారు. రోడ్డును ఒక వైపు నుంచి మరో వైపుకు దాటే సమయంలో కుడివైపు–ఎడమవైపు–మళ్లీ కుడివైపు చూసుకొని జాగ్రత్తగా దాటాలని తెలిపారు. అలాగే సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి, నిద్ర మత్తులో లేదా అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు, పెద్దలకు, కుటుంబ సభ్యులకు తెలియజేసి రోడ్డు ప్రమాదాలకు కారణం కాకూడదని, ప్రాణమే అన్నిటికంటే విలువైనదని విద్యార్థులకు వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలను కాపాడే హెల్మెట్, సీట్‌బెల్ట్‌లను తప్పనిసరిగా సరైన విధంగా వినియోగించాలని తెలిపారు.అదేవిధంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ గుర్తులు, సూచికలను గుర్తుపెట్టుకొని వాటిని కచ్చితంగా పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ధనకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.

# శ్రీకృష్ణ దేవాలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాద్రి శ్రీకృష్ణ దేవాలయం నందు భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, తులసి తో,విష్ణు, కృష్ణ , రామ , లక్షి ్మఅష్టోత్తర శతనామావళి చేశారు. ఎంతోమంది మహిళలు తమ చేతులతో తులసిని



తీసుకొని ఆలయ ప్రదక్షి ణలు చేసి స్వామివారికి సమర్పించి,భక్తులు ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చారు. దేవాలయం అంతా ఆధ్యాత్మికతతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో అర్చకులు పూజలు చక్కగా నిర్వహిచారు.భక్తులు ఎంతో ఆనందదాయకంతో, స్వామి వారికీ పూజలు చేసుకున్నారు.ఆలయ కమిటీ వారందరూ పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

**- ఎంపీడీవో జమలారెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి పోటీలు గురువారం ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీఎం క ప్ లో మండలంలోని నాలుగు క్లస్టర్లుగా ఏర్పాటుచేసి బూర్గంపహాడ్, సారపాక, మొరంపల్లిబంజర , పినపాక పట్టి నగర్ లను క్లస్టర్ల వారీగా అండర్ 18 కబడ్డీ, కోకో ,వాలీబాల్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తాసిల్దార్ కేఆర్ కే ప్రసాద్ ,ఎస్సై మేడాప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు.సారపాక బూర్గంపహాడ్ మొరంపల్లి బంజర పినపాక పట్టి నగర్ క్లస్టర్ల పరిధిలో అండర్ 18 విభాగంలో మండల స్థాయిలో కబడ్డీ కోకో వాలీబాల్ నిర్వహించిన ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామస్థాయిలో క్రీడలలో యువత రాణించాలని సదుద్దేశంతో



సీఎం కప్ ప్రారంభించారని ఈ కప్ లో భాగంగా పంచాయతీల వారీగా అండర్ 18 విభాగం వరకు యువత రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారితోపాటు ఆయా పంచాయతీల పరిధిలోని పాఠశాలలో చదువుతున్న కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు క్లస్టర్ల వారీగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. క్లస్టర్ల వారీగా గెలుపొందిన వారిని మండల స్థాయిలో ఆడించామని మండల స్థాయిలో గెలుపొందిన వారు డివిజన్ జిల్లా స్థాయిలో ఆడాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఆటల పోటీలలో కోకో బాలికల విభాగంలో మొదటి బహుమతి బూర్గంపహాడ్ రెండవ బహుమతి సారపాక, కోకో బాలుర విభాగంలో మొదటి బహుమతి పినపాక పట్టి నగర్ ,రెండవ బహుమతి బూర్గం పహాడ్ , కబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహుమతి బూర్గంపహాడ్ ,రెండవ బహుమతి మొరంపల్లి బంజర, కాబట్టి బాలుర విభాగంలో మొదటి బహుమతి పినపాక పట్టి నగర్, రెండవ బహుమతి మొరంపల్లి బంజర, వాలీబాల్ బాలుర విభాగంలో మొదటి బహుమతి బూర్గంపహాడ్ రెండవ బహుమతి సారపాక, వాలీబాల్ బాలికల విభాగంలో మొదటి బహుమతి బూర్గంపహాడ్ రెండో బహుమతి మొరంపల్లి బంజర మొరంపల్లి బంజర లు సాధించాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంద నాగరాజు కోయ గూడెం సర్పంచ్ కుంజ కొండమ్మ ముసలిమడుగు సర్పంచ్ పుణెంసురేందర్ ,స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, పీఈటీలు కృష్ణ ,జనార్ధన్, పూర్ణచంద్రరావు, వెంకటనారాయణ, మల్లికార్జున్, బాలక్రిష్ణ, నాగలక్ష్మి ్మ, శశికళ, బాబూరావు లు పాల్గొన్నారు.

## రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం గురువారం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యా న్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన అర్చకుడు అమరవాది





గోపాల కృష్ణమాచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగ ళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు.

## యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలి

**- మండల వ్యవసాయ అధికారిని సరిత**

ముదిగొండ ప్రభాతవార్త:

రైతులు ఇకపై యూరియాను తప్పనిసరిగా ప్రభుత్వ యాప్ ద్వారానే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి సరిత సూచించారు. ఈ యాప్ ద్వారా యూరియాను ఎలా బుక్ చేసుకోవాలో రైతులకు అవగాహన కల్పించేందుకు సమీపంలోని ఏఈఓలు (వ్యవసాయ విస్తరణ అధికారులు) మరియు పురుగుమందుల దుకాణదారులు సహకరిస్తారని తెలిపారు.నేటి నుంచే రైతులకు యాప్ ద్వారా యూరియా సులభంగా అందుబాటులోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. రైతులు యాప్‌లో యూరియాను బుక్ చేసుకున్న అనంతరం 24 గంటల లోపు సంబంధిత ఎరువుల షాపులో గానీ, సొసైటీలో గానీ తీసుకోవాలని, లేకపోతే బుకింగ్ స్వయంచాలకంగా రద్దు అవుతుందని స్పష్టం చేశారు.యాప్ విధానంతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, ఎరువుల కొరత, అక్రమ నిల్వలు వంటి సమస్యలకు చెక్ పడుతుందని మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు.

## ఎం.ఈ.ఓ దామల పుల్లయ్యను సన్మానించిన జిల్లా కలెక్టర్

బోనకల్, ప్రభాతవార్త :

బాల్యంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎవిరి చైల్డ్ రీడ్ అనే కార్యక్రమం లో ఖమ్మం జిల్లా లో బోనకల్ మండలం ప్రథమ స్థానం లో నిలిచింది. బోనకల్ మండలం ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన మండల విద్యాశాఖ అధికారి దామలపుల్లయ్య ను గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శాలువాతో సన్మానించారు. దామల పుల్లయ్యను పలువురు అభినందించారు.




## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



మండల పరిధిలోని లక్ష్మీ ్మనగరం గ్రామంలో వెలిసియుశ్రీ్న దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం నందున దేవాలయం నిర్మించి 26 వసంతాలు పూర్తి చేసుకొని 27వ వసంతంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గురువారం మాఘ శుద్ధ ఏకాదశి భీష్మ ఏకాదశి ఆలయ ప్రతిష్ట మహోత్సవ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుండి ఆలయమునందు శ్రీ దాసాంజనేయ స్వామి వారికి పంచామృత పూర్వక అభిషేకాలు అష్టోత్తర మంత్రపుష్పాలు నిర్వహించారు అనంతరం 11 పర్యాయాలు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ జరిగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పలువురు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ డిఆర్డీవోగా కొండపల్లి శ్రీరామ్

ఖమ్మం జనవరి 29 ప్రభాతవార్త:



కలెక్టరేట్‌లోని డిఆర్డీవో కార్యాలయంలో ఇంచార్జ్ డిఆర్డీవోగా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్. అనంతరం మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి మొక్కను అందించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకై పటిష్ట చర్యలు

- గంజాయిపై ప్రత్యేక నిఘా
- యువతలో పరివర్తనకై పోలీస్ శాఖ ప్రత్యేక సదస్సులు
- వైరా ఏసిపి సారంగపాణి

మధిర జనవరి 29 ప్రభాతవార్త :




అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల విషయమై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైరా ఏసిపి సాదుల సారంగపాణి తెలిపారు. గురువారం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న నామినేషన్ దాఖలు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆ ప్రాంతంలో పోలీస్ బందోబస్తును స్వయంగా ఆయన మధిర సీఐ దోమల రమేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఆయనకు స్టేషన్ ఎస్హెచ్ఓ ఎస్ఐలు ఇతర సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మధిర టౌన్ రూరల్ సర్కిల్ అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నాయని దీని ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలు తరలించే అవకాశం తో పాటు రైల్వే కారిడార్ ద్వారా నేరస్తులు చోరీలకు నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని, దీనికై ప్రత్యేకంగా సరిహద్దుల వద్ద నిఘ ను ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోలింగును ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అక్రమ కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్టమైన ప్రణాళికతో సిబ్బందిని వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మధిర ప్రాంతం చారిత్రాత్మకమైన ప్రాంతంగా ఉన్నదని గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడలు ఉన్నత విద్యల పట్ల అవగాహన కల్పించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే విధంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునే విధంగా పోలీస్ శాఖ ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను దూరం చేసే విధంగా గంజాయి రహిత సబ్ డివిజన్ గా నిలిపేందుకు కృషి చేస్తానని ఎసిపి సారంగపాణి తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ చేపడుతున్న విధి నిర్వహణ బాధ్యతలలో అన్ని వర్గాల ప్రజలు వారి దృష్టికి వచ్చిన నేరసంబంధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించి సహకరించాలని ఏసిపి కోరారు.

# కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్‌కు హెచ్-142 యూనియన్ శుభాకాంక్షలు



**పాల్వంచ టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:**
కేటీపీఎస్ ఏడవ దశలో పదోన్నతిపై నూతనంగా చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె. సూర్యనారాయణను తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ జె. సూర్యనారాయణను శాలువాతో సత్కరించి,పూల బొకే అందజేశారు.అలాగే యూనియన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్‌ను ఆయనకు అందించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ.. కార్మికులందరూ తమ శక్తి వంచన లేకుండా కష్టపడి విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.అలాగే కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించి,పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.శ్రీనివాసచారి,డి.సత్యరాజ్ స్టీవెన్,వెంపటి వెంకటేశ్వర్లు,షేక్ సయ్యద్,డి.వేణు,వి.రాజు,వెంకట్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లిలో ఉత్సాహంగా సీఎం కప్-2026 క్రీడా పోటీలు



**ములకలపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :**
గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్-2026 క్రీడా పోటీలు ములకలపల్లి మండలంలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం రెండో రోజు పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో జగన్నాథపురం, పాత గంగారం, పొగళ్లపల్లి, ములకలపల్లి పంచాయతీలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. సీనియర్స్ విభాగంలో వాలీబాల్, కబడ్డీతో పాటు జూనియర్స్ విభాగంలో ఖో-ఖో పోటీలు హోరాహోరీగా సాగాయి. క్రీడాకారుల పోటీతత్వంతో పాటు క్రీడాభిమానుల కేరింతలతో మైదానం సందడిగా మారింది.సీనియర్స్ వాలీబాల్ విభాగంలో జగన్నాథపురం జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. సీనియర్స్ కబడ్డీ విభాగంలో ములకలపల్లి జట్టు విజేతగా నిలవగా, పొగళ్లపల్లి జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించింది. జూనియర్స్ ఖో-ఖో విభాగంలో ములకలపల్లి జట్టు మొదటి స్థానం, జగన్నాథపురం జట్టు రెండో స్థానం దక్కించుకున్నాయి.విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మండల స్థాయి అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో డి. రామారావు, మండల విద్యాశాఖ అధికారి జి. సత్యనారాయణ, ఎస్ఐ మధు ప్రసాద్, పీఈటీలు, పీడీలు రాంబాబు, సురేష్, ఇతర అధికారులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రాయనపేటకు.... రహదారొచ్చేనా...

- చిక్కి శల్యమవుతున్న వలస ఆదివాసీల బతుకులు
- అంధకారంలో మగ్గుతున్న గ్రామం
- త్రాగటానికి నీళ్ల కరువు చిద్రమవుతున్న బాల్యం
- ఎండాకాలం నీళ్లు... వానాకాలం నిల్
- అభివృద్ధికి ఆమడ దూరం
- నేతలు మారుతున్నా ఆదివాసీల బతుకు రాతలు మారట్లే







**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 29:**
ప్రధాన రహదారులకు,మండల కేంద్రాలకు కూతవేటు దూరంలో కొన్ని గ్రామాలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి.ప్రభుత్వాలు మారుతున్నా మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఈ ప్రజల జీవితాలను మార్చడంలో కనీస వసతులు కల్పించటంలో ప్రభుత్వాలు విఫలమై వారి బతుకులు చిద్రమవుతున్నాయి.అలాంటిదే అశ్వాపురం మండలంలోని కళ్యాణపురం గ్రామ పంచాయతీలోని రాయనపేట అనే ఒక వలస ఆదివాసీలు నివసిస్తున్న ఒక కుగ్రామం.ఈ గ్రామం ఏర్పడి సుమారు 25 సంవత్సరాలు కావస్తుంది.ఈ గ్రామంలో నివసించుకున్న 25 కుటుంబాలు ఛత్తీస్ ఘడ్ నుండి వలస వచ్చిన ఆదివాసి కుటుంబాలు.ఈ గ్రామ జనాభా 125 మంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రజలందరికీ సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఈ రోజుల్లో,రోజు రోజుకీ అభివృద్ధి పథాలలో గ్రామాలు పురోగమిస్తుంటే ఈ వలస ఆదివాసీ గ్రామం తిరోగమనంలో ఉంది.కల్యాణ పురం గ్రామ పంచాయతీ లోని ఈ గ్రామం మణుగూరు రైల్వేస్టేషన్ కు 800 మీటర్ల దూరంలో ఉంటుంది.ఈ గ్రామానికి వెళ్లాలంటే డొంకదారే తప్ప కనీసం గ్రావెల్ దారి కూడా లేదు.వర్షాకాలంలో అధిక వర్షాలు వచ్చినప్పుడు బయట గ్రామాలతో ఈ గ్రామానికి సంబంధాలు తెగిపోతాయి.ఆ పరిస్థితుల్లో ఆ గ్రామంలో జననం అయినా మరణం అయినా అంతా దేవుడి దయ.

### - విద్యా,వైద్యం అందని ద్రాక్షే

ఈ గ్రామంలో ఉన్న చిన్నారులు చదువుకోవాలంటే గ్రామంలో ఉన్న మినీ అంగన్ బడి లోనే.ఆ తదుపరి పై చదువుకోసం 2 కిలోమీటర్లు ప్రయాణం చేస్తే కానీ పాఠశాల లేదు.అంత కష్టపడ్డా వర్షాకాలం అది కూడా కుదరదు.డొంకదారి మొత్తం ధ్వంసమై నీళ్లు నిలిచి గ్రామ ప్రజలు బయటకు వెళ్ళే ప్రసక్తే లేదు.అత్యవసర పరిస్థితుల్లో వైద్యాన్ని అందించే 108,మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు వాహనాలు ఈ గ్రామానికి వెళ్లలేవు.ఈ గిరిజన వలస ఆదివాసీలు తమకు రహదారి సౌకర్యం కల్పించండి మహాప్రభో అంటూ ఎక్కని కార్యాలయాల మెట్లు లేవు.20 సంవత్సరములనుండి పలుమార్లు స్థానికంగా ఉండే శాసనసభ్యులకు,సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారికి,జిల్లా కలెక్టర్ లకు తమ సమస్యలను విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.2023 లో 75 లక్షల రూపాయల తో 800 వందల మీటర్ల బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని,కానీ ఇంతవరకు ఆ రోడ్డు నిర్మాణం చేయలేదని,ఈ విషయం అడిగితే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పలు శాఖలు అనుమతి ఇవ్వట్లేదని అధికారులు చెబుతున్నారన్నారు.

### - ఎండాకాలం నీళ్లు...వానాకాలం నిల్

త్రాగటానికి మాకు మంచినీరు కూడా లభించట్లేదని,మారుమూల గ్రామాలకు కూడా ఈ రోజు మిషన్ భగీరథ పైప్ లైన్ల ద్వారా నీళ్లు అందిస్తున్నారని,ప్రధాన రహదారి కి కిలోమీటర్ దూరం కూడా లేని మాకు గోదావరి నీళ్లు ఇవ్వలేదని,ఆదివాసీలుగా పుట్టడమే మేము చేసుకున్న శాపమా,మా బతుకులు ఇంతేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మా గ్రామంలో తాగునీటి కోసం ఒక బోర్ వేపించారని,కానీ కరెంటు సౌకర్యం మా గ్రామానికి లేకపోవటంతో సోలార్ ఆధారితంగా మాకు నీళ్ళందుతున్నాయన్నారు.ఈ సదుపాయం ఎండాకాలంలోనే ఉంటుందని,తదుపరి వర్షాకాలంలో సోలార్ పనిచేయదు కాబట్టి మాకు వర్షపు నీళ్లే గతి అన్నారు.బిందెడు నీళ్ళ కోసం కిలో మీటర్ నడచి వెళ్ళి రైల్వే స్టేషన్ దగ్గర నీళ్ళు తెచ్చుకుంటున్నామన్నారు.విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో విష సర్పాల సంచారంతో ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని రాత్రులు గడుపుతున్నామన్నారు.ఎన్నికలప్పుడు మాత్రమే మేము ప్రభుత్వాలకు గుర్తుకు వస్తున్నామని,మా ఓట్ల కోసం అనేక రకాల హామీలు ఇస్తారని,మిగతా సమయాల్లో ఆదివాసీల కోసం ఎన్నో చేస్తున్నాం అని చెప్పుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు మేము గుర్తుకు రామని,అధికారులు మారినా,ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారట్లేదని,వలస ఆదివాసీలం అయినంత మాత్రాన మేము కూడా సమాజంలో ఒక భాగమేనని,మేము కూడా మనుషులమేనని,కనీస వసతులు మాకు కల్పించటంలో ఎందుకు వివక్ష చూపిస్తున్నారని, రోజు రోజులు సమస్యల సుడిగుండాలతో,అనేక గండాలతో చిక్కి శల్యమవుతున్నా,పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మా సమస్యలను తీర్చాలని,కిలోమీటర్ కూడా లేని రహదారిని నిర్మించడంలో జాప్యం ఎందుకని,గిరిజనాభివృద్ధి సంస్థ,జిల్లా కలెక్టర్, అధికారులు,ప్రభుత్వం స్పందించి ప్రజలందరికీ సౌకర్యాలు కల్పించినట్లే మాకు కూడా త్రాగు నీళ్లు,విద్యుత్ సౌకర్యం,విద్యా ,వైద్యం అందించాలని కోరుతున్నారు.




# మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501ను సంప్రదించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, జనవరి 29 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు 2026ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు

**- సందడిగా మారిన జాతర**

**రుద్రంపూర్, జనవరి 29 ప్రభాతవార్త:** కార్మిక ప్రాంతమైన గౌతమ్ పూర్ ఎదురుగడ్డలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరలో



రెండవ రోజు భక్తుల సందడి నెలకొంది. మొదటి రోజు సారలమ్మను, రెండవ రోజు సమ్మక్కను గద్దల పైకి తీసుకురావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. గౌతంపూర్ సర్పంచ్ కళ్యాణి, ఉపసర్పంచ్ గంగారావు, కమిటీ సభ్యులు రవీందర్, బిక్షపతి, కాసర్ల సమ్మయ్య, బాలాజీ, రుద్రంపూర్ ఉప సర్పంచ్ తోటరాజు పూజల్లో పాల్గొన్నారు.





# నేటి నుంచి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియా బుక్ చేసుకునే సదుపాయం...

**- మండల వ్యవసాయ అధికారి..**

**బోనకల్, ప్రభాతవార్త:** ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుంది. డీలర్ షాప్‌ల వద్ద గందరగోళం, క్యూ లైన్లు తగ్గుతాయి. పంట, భూమి విస్తీర్ణం ఆధారంగా న్యాయమైన కేటాయింపు జరుగుతుంది. ముఖ్యంగా కౌలు రైతులకు కూడా యూరియా అందుబాటులోకి వస్తుంది. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది .ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది .ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌలు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత



ఏఈఓ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు.




# ఆశల పల్లకిలో ఆశావాహులు

**- రెండోరోజు మందకోడిగా నామినేషన్లు**

**- హస్తం కూటమిలో ఖరారు కానీ పొత్తులు**

**- కాంగ్రెస్ చైర్పర్సన్ అభ్యర్థిగా వేమిరెడ్డి?**

**మధిర జనవరి 29 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వం రెండో రోజు మందకోడిగా సాగింది. ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్ తెలుగుదేశం సిపిఐ పార్టీల మధ్య సయోధ్య విషయమై గురువారం సాయంత్రం వరకు ఓ కొలిక్కి రాని పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం పార్టీ అధికారికంగా పార్టీ ఎన్నికల గుర్తుతో పోటీ చేసే అవకాశం లేకపోవడంతో పార్టీ ఆశించిన 6 వార్డులలో పోటీ చేసేందుకుగాను ప్రతిపాదనలకు సంబంధించి సానుకూలత లేకపోవడంతో ఆ పార్టీ అంతర్మదనానికి గురైంది. అలాగే మరో మిత్రపక్షం సిపిఐ పార్టీ తాను గెలిచే అవకాశం ఉన్న మడుపల్లి గ్రామంలో ఒక వార్డు మధిర పట్టణంలో ఒక వార్డు కేటాయించాలని ప్రతిపాదించిన ప్రతిపాదనకు పూర్తి విరుద్ధంగా సీట్ల కేటాయింపు కు సుముకత వ్యక్తం చేయకపోగా రెండు కోఆప్షన్ సభ్యుల అవకాశాన్ని ఆ పార్టీకి ఇస్తామని సంకేతాలు ఇవ్వడంతో తెలుగుదేశం సిపిఐ పార్టీల నాయకులు పార్టీ శ్రేణుల మధ్య భిన్న అభిప్రాయాలు వెల్లడయ్యాయి. ప్రధానంగా కమ్మ సామాజిక వర్గానికి బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్న తెలుగుదేశం పార్టీ తమకు అవకాశం ఉన్న అన్ని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని నిర్ణయించుకుని ఇదే విషయాన్ని నాయకత్వానికి వెల్లడించినట్లు సమాచారం. కాగా ఇరు పార్టీల ముఖ్య నాయకులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తుది విడత చర్చలు జరపనున్నట్లు ఆ మేరకు చివరిరోజైన శుక్రవారం అన్ని వార్డులకు కూటమి అభ్యర్థులను నిలిపి నామినేషన్ వేయించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా సిపిఎం టిఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది. మూడు స్థానాలు సిపిఎం కు కేటాయించగా మిగిలిన 19 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ తన అభ్యర్థులకు బి ఫారాలను అందించి చివరి రోజు నామినేషన్లు వేయించనున్నారు. కాగా మారిన రిజర్వేషన్ల నేపథ్యంలో పార్టీకి సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న నాయకులకు గతంలో వార్డు కౌన్సిలర్ గా పనిచేసిన వారికి తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించే విషయంలో క్లిష్టమైన పరిస్థితులు వెలుగు అధికార పార్టీలో చూస్తున్నాయి. దీంతో ఆశావాహులుగా ఉన్న పలువురికి నిరాశ మిగిలే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**- కాంగ్రెస్ చైర్పర్సన్ అభ్యర్థిగా వేమిరెడ్డి సతీమణి?**

ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ అభ్యర్థిగా జిల్లా అధికార ప్రతినిధి డిప్యూటీ సీఎం ముఖ్య అనుచరుడు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి లక్ష్మీ ్మ తులసికి దాదాపుగా ఖరారైంది. పట్టణంలో కమ్మ ఆర్యవైశ్య రెడ్డి సామాజిక వర్గాలకు సంబంధించిన నాయకులు అంది వచ్చిన రిజర్వేషన్ను తమ అనుకూలంగా చేసుకోవాలని చేసిన ప్రయత్నాలకు డిప్యూటీ సీఎం వ్యూహాత్మకంగా నామినేషన్లను దాఖలు చేసే వారి పేర్లలో వేమిరెడ్డి లక్ష్మీ ్మ తులసి పేరు వెల్లడించడంతో చైర్పర్సన్ అభ్యర్థి ఖరారు అయినట్లు చెప్పకనే చెప్పినట్లయింది. కాగా టిఆర్ఎస్ కూటమి తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ బిక్కి అనిత పేరును ప్రకటించి విస్తృత ప్రచారం చేసిన క్రమంలోనే తాము పోటీలో నిలవడం లేదంటూ అనిత భర్త మాజీ సొసైటీ చైర్మన్ బిక్కీ ప్రసాద్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించడంతో టిఆర్ఎస్ కూటమిలో కొంత గందరగోళం నెలకొంది. అయితే పరిస్థితి తెలుసుకున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు మధిరకు చేరుకుని నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల బరిలో నిలిచేలా, అందరు అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసేలా దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం.

**- 29 నామినేషన్లు దాఖలు**

నామినేషన్ల రెండో రోజు గురువారం 22 వార్డులకు సంబంధించి 29 నామినేషన్లు దాఖలు అయినట్లు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. బిజెపి పార్టీ 7 సిపిఎం 2 కాంగ్రెస్ 5 టిఆర్ఎస్ 12 టిడిపి 1, ఇతరులు 2 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

# ఓటు అడిగే కాంగ్రెస్ వారిని నిలదీయండి

– మధిర అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే

– రెండేళ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం

– టిఆర్ఎస్ సిపిఎం కూటమికే ప్రజల మద్దతు

– మధిర విలేకరుల సమావేశంలో నామ పువ్వాడ తాత నున్న తదితరులు

**మధిర జనవరి 29 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్ అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ వారిని ఆరు గ్యారెంటీ ల కార్డును చూపి నిలదీయాలని మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు కోరారు. గురువారం మధిర లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ సిపిఎం నాయకులు సంయుక్తంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎకానమిక్ సర్వే ప్రకారం గత టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేపట్టిన మిషన్ కాకతీయ మిషన్ భగీరథ పనులతో సాగు విస్తీర్ణం 90 లక్షల ఎకరాలకు పెరిగిందని వెల్లడించిందని అన్నారు. 2019 మున్సిపల్ ఎన్నికల్లో మధిర ప్రజలకు మధురమైన మధిరను నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత డిప్యూటీ సీఎం శాసనసభలో అడిగిన ప్రతి అంశంపై మధిర తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని ముఖ్య కేంద్రాల్లో వంద పడకల ఆసుపత్రులను నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి అంశంపై నాటి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ పత్రం పై డిప్యూటీ సీఎం సంతకం చేశారని గెలిచిన తర్వాత 100 రోజుల్లో అమలు చేస్తామని చేసిన వాగ్దానాన్ని విస్మరించిన విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తే భట్టి విక్రమార్క రూ. 128 కోట్లతో ఉన్న రోడ్లను తవ్వి ప్రజలను ఇబ్బందులను గురి చేశారని విమర్శించారు. రెండేళ్లుగా మధిర పట్టణ అభివృద్ధిని విస్మరించిన భట్టి విక్రమార్క ఎన్నికల ముందు హడావుడిగా నిధుల కేటాయింపుతో భూమి పూజలు చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం గా ఉన్న భట్టి విక్రమార్క మధిర అభివృద్ధికి కృషి చేస్తారని ప్రజలు విశ్వసించారని కానీ ఆయన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడని విమర్శించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు నడుస్తున్నాయని, ఐదు పోలీస్ స్టేషన్లో పరిధిలో భట్టి విక్రమార్క ఆయన సతీమణి ఏది చెబితే అది చేసేందుకే అధికారులు పనిచేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా కేసుల్లో పెట్టి జైల్లకు పంపుతున్నారని, విజ్ఞులైన మధిర ప్రజలు వీరి వ్యవహారాలను చూస్తున్నారని రానున్న కాలంలో తగిన రీతిలో గుణపాఠం నేర్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పట్టణాన్ని అభివృద్ధి చేసింది ప్రజలకు సంక్షేమ పథకాల అందజేసింది కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీగా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని సిపిఎం టిఆర్ఎస్ పార్టీలో అభ్యర్థుల గెలుపుతో హామీలను విస్మరించిన ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. అలాగే రాబోయే ప్రభుత్వం కెసిఆర్ నేతృత్వంలో మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టనున్నదని ధీమా వ్యక్తం చేశారు. మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు టీఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, బిక్కి ప్రసాద్ కనుమూరు వెంకటేశ్వరరావు రావూరి శ్రీను అరిగె శ్రీను మొండితోక జయకర్ వంకాయలపాటి నాగేశ్వరావు చిత్తారు నాగేశ్వరరావు లతోపాటు పలువురు ఉన్నారు.




# అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ

**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాల పట్టాలను తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 24 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టా పత్రాలను అందజేశారు. తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు అందరం సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జానీమియా, సర్వేయర్ ఉమామహేష్, గ్రామ సర్పంచ్ కోటిరెడ్డి, జిపివో ఆది తదితరులు పాల్గొన్నారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి టీఎస్ యుటిఎఫ్....

**బోనకల్, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాని విజయవంతం చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ 2010 కంటే ముందు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు టేట్ నుండి మినహాయించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానము రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో అత్యధిక మంది ఉపాధ్యాయులు పాల్గొన్నాని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, పి ఆర్ సి రిపోర్ట్ వెంటనే తెప్పించుకొని పి ఆర్ సి ని అమలు చేయాలని , హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు గార్లపాటి చిన్న రంగారావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, మండల కార్యదర్శులు బి .నిర్మల, యు. గంగాభవాని, ఉపాధ్యాయులు స్వర్ణవిపుల, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె పద్మావతి, కవిత, నాగశ్రీ, మోనిక, బి.నరసింహారావు, కేశ్రీనివాసరావు, కె.కృష్ణ ప్రసాద్, ఎల్ శ్రీనివాసరావు, రాజ వేణు, ఆంజనేయులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులతో సమీక్ష

**కొత్తగూడెం, జనవరి 29 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటెన్సివ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫారం గురించి విస్తృతంగా వివరించారు. జిల్లాలోని ప్రతి డయాగ్నస్టిక్ సెంటర్ వారు ఎల్ అండ్ పి ఫార్ములను తప్పనిసరిగా నింపి జిల్లాకు పంపాలని సూచించారు. ఈ ఫార్ముల ద్వారా 14 రకాల వ్యాధుల సమాచారం అప్డేట్ చేయాల్సి ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా డేటాను సమర్పించాలని తెలియజేశారు. జిల్లాలోని ఐఎంఏ కమిటీతో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హత లేని వైద్యులు వైద్యం అందించకూడదని, అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రులు నిర్వహించరాదని స్పష్టంగా ఆదేశించారు. ముఖ్యంగా ఆయుషిహాస్పిటళ్లో జరుగుతున్న వైద్య సేవలపై వివరించారు. ఆసుపత్రులు నిర్వహించాలంటే తప్పనిసరిగా



జిల్లా స్థాయిలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అలాగే తాత్కాలిక అనుమతి తీసుకున్న 45 రోజులలోపు పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయాలని తెలిపారు. ఇకపై బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్ , ఫైర్ సేఫ్టీ అనుమతులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శుభ్రంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా సాధారణ కాన్పులు ఎక్కువగా జరగేలా ప్రోత్సహించాలి, అవసరం లేని సిజేరియన్ కాన్పులకు తావివ్వకూడదని సూచించారు. 24 గంటల సేవలు అందిస్తున్నామని బోర్డులు ఏర్పాటు



చేసిన ఆసుపత్రుల్లో, ఆ సేవలు నిజంగా అందుబాటులో ఉండాలని, లేనియెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సి. రాజ్యలక్ష్మి ్మ, డాక్టర్ డి.ఎస్. రావు, డాక్టర్ సి.హెచ్. రాజశేఖర్, డాక్టర్ ఎం. మహమ్మద్ పాషా, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ చట్టాలను పర్యవేక్షించాలి

– గిరిజన హక్కులను కాల రాసిన వారిపై చర్యలు తీసుకోవాలి

– ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్

**కొత్తగూడెం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త:**



ఏజెన్సీ చట్టాలను పర్యవేక్షించాలని గిరిజన హక్కులను కాలు రాసిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాయక్ డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. జూలూరుపాడు



పంచాయతీ పరిధిలో గిరిజన ట్రేడర్స్ దళారులు సిండికేట్ గా ఏర్పడి పత్తి కొనుగోలులో గిరిజన రైతులను మోసం చేస్తున్నారని, 13 మంది గిరిజన ఇతరులు షెడ్లు ఏర్పాటు చేసుకుని తమ ఇష్టారాజ్యంగా పత్తి కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన గత ఏడాది ఐటిడిఓ ఈ ప్రాంతంలో గిరిజన మిత్రులకు వ్యాపారం చేసేందుకు ఎలాంటి అనుమతులు లేవని చెప్పినా కానీ ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు చందర్ నాయక్, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్ పోటీలు...

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:**

సీఎం కప్పు ఆటల పోటీల్లో భాగంగా లక్ష్మీ ్మదేవి పల్లి మండలం శ్రీరామచంద్ర ప్రభుత్వ కళాశాలలో గురువారం పోటీలు నిర్వహించారు. లక్ష్మీ ్మదేవిపల్లి ఎంపీడీవో సుస్మిత పాల్గొని క్రీడాకారులకు జాగ్రత్తగా ఆడాలని, ప్రమాదాలు జరగకుండా ఆడాలని, జిల్లాకి ఆడి మండలానికి ప్రైజ్ లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల ప్రిన్సిపాల్ వనిజ, ప్రశాంతినగర్ సర్పంచ్ లైలా పాల్గొని క్రీడాకారులకు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పూర్ణ, జెడ్పిహెచ్ఎస్ లక్ష్మీదేవి పల్లి హెడ్ మాస్టర్ రామ్మూర్తి, ఎంపీవో



శ్రీనివాస, సూపరెంటెంట్ అంకు బాబు, మండల లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పీడీలు, పిఈటీ లు ఆధ్వర్యం నిర్వహణలో ప్రారంభించుకోవడం జరిగింది. జిల్లా నుండి అబ్జర్వర్ గా లక్ష ్మణ్ హాజరు కావడం జరిగింది.

# పెద్దమ్మగుడిలో సువర్ణ పుష్పార్చన, రెండు ప్రత్యేక కార్యక్రమాలు

**పాల్వంచ టౌన్,జనవరి 29,ప్రభాతవార్త :**

కేశవాపురంజగన్నాథపురంలోని కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం పెద్దమ్మతల్లికి 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు, హారతి, నివేదనలు జరిగాయి.భక్తులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవం దేవస్థాన ఆవరణలో నూతనంగా ప్రతిష్ఠించిన అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వారి




మొదటి వార్షికోత్సవం జనవరి 31 (శనివారం) న ఉదయం 9 గంటల నుంచి వివిధ పూజా కార్యక్రమాలతో జరుపబడుతుంది. చండీహోమం:పౌర్ణమి రోజు జరిగే చండీహోమం ఫిబ్రవరి 1 (ఆదివారం) న నిర్వహించబడుతుంది. పాల్గొనే భక్తులు రూ.2,516 చెల్లించి టికెట్ తీసుకోవాలి. దంపతులకు శేషవస్త్ర ప్రసాదం, ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు దూరంగా ఉన్నవారి పేర సంకల్పం చేయడానికి వీలు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా పంచాయతీ రాజ్ ఈఈ

**కొత్తగూడెం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త:**



ప్రజల గుండెచప్పుడుగా ఆదరణ పొంది మంచి మంచి కథనాలతో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలుగు దినపత్రిక వార్తాపత్రిక అని జిల్లా పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన కార్యాలయంలో వార్తాపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. పత్రికలో వస్తున్న కథనాలను ఆయన అభినందించారు. ప్రజా సమస్యలపై మంచి మంచి కథనాలు ప్రచురించడం ప్రశంసనీయమని, యాజమాన్యానికి విలేకరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, శివరాం పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కొత్వాల సతీమణి విమలా దేవి

**పాల్వంచ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలా దేవి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పాల్వంచలోని పాత మున్సిపల్ కార్యాలయంలో విమలా దేవి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# 44వ డివిజన్‌లో నామినేషన్ దాఖలు చేసిన పొనిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 44వ డివిజన్‌లో బీజేపీ పార్టీ తరఫున బరిలో ఉన్న జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పోటీ చేస్తున్నారు. ఈమేరకు గురువారం డివిజన్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# మినీ మేడారంలో గద్దెల పైకి వనదేవతలు

- వనదేవతల జాతరలో పోటెత్తిన భక్తజనం
- పినపాక ఎమ్మెల్యే పాయం
- అడవి తల్లులకు ప్రత్యేక పూజలు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29:



మండలంలోని తోగూడెం గ్రామం వద్ద మినీ మేడారం శ్రీ సమ్మక్క,సారలమ్మ తల్లి జాతరలో గురువారం భక్తజనం పోటెత్తారు. ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తల్లి వచ్చి నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలు చెల్లించుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో రెండవ రోజు సమ్మక్క తల్లిని వనము నుంచి గిరిజన పూజారులు గద్దె పైకి తీసుకువచ్చారు. అడవి తల్లులు గద్దెల పై కొలువు తీరడంతో భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. వనం నుంచి సమ్మక్కను గద్దెల పైకి తీసుకొచ్చే సమయంలో వన మంతా భక్తులతో నిండి కిక్కిరిసిపోయింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరితో కలిసి జాతరలో ఉత్సాహాన్ని నింపారు. అడవి తల్లులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు, ఏ దూళ్ల బయ్యారం సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో ఎస్సైలు నగేష్, శ్రావణ్ కుమార్ లు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణి నాన్ సివిక్ కాంటాక్ట్ కార్మికుల పెనాల్టీ రద్దు చేయాలి

- మణుగూరు ఏరియా ఎస్ఓ టూ జీఎంకు

ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :

సింగరేణి నాన్ సివిక్ కాంటాక్ట్ కార్మికుల పెనాల్టీ రద్దు చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం పార్క్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు ఏరియా ఎస్ ఓ టూ జి ఎం బి శ్రీనివాసచారి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా, రమాదేవి, వి నాగమణి, జి కొమరమ్మ, బి నీ, ఐ నరసమ్మ ,భూక్య తావు, ధరావత్ రవీందర్ బాబు, బానోత్ రమేష్, కే సుమన్, జి మోహన్, బి సమత తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సహకారం అందించండి

- డీపీఓకు వినతి పత్రం అందచేసిన అశ్వాపురం సర్పంచ్, ఉపసర్పంచ్

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 29:



జిల్లా పంచాయతీ అధికారి ని గురువారం అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ఉపసర్పంచ్ తుళ్ళూరు ప్రకాష్ కలిసి గ్రామ పంచాయతీ లోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామ పంచాయతీలో ఒక ట్రాక్టర్ తో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుట కష్టమవుతుందని, అదనపు ట్రాక్టర్ ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ సిబ్బందిని అదనంగా కేటాయించాలని, ప్రస్తుతం ఉన్నటువంటి గ్రామ పంచాయతీ భవనం శిధిలావస్థ లో ఉందని,నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని, వారంతపు సంతకు, బస్టాండు కొరకు స్థలాన్ని ఏర్పాటు చేయాలని,అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ కావున ఈ సమస్యల పరిష్కారానికి సహకారాన్ని అందించాలని జిల్లా పంచాయతీ అధికారి ని వారు కోరారు.

# ప్రియదర్శిని లో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ

**ఖమ్మం విద్యా జనవరి 29, ప్రభాతవార్త :** దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, సైనిక సంక్షేమానికి తోడ్పాటుగా ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ దేశ సరిహద్దులను కాపాడుతున్న సైనికుల సేవలు ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు. సైనికులు, మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమార్థం నిర్వహించే పతాక దినోత్సవ నిధి సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ పతాక దినోత్సవం ద్వారా మన దేశ రక్షణలో ప్రాణాలను అర్పించిన అమర జవాన్లను స్మరించుకుంటూ, ప్రస్తుతం సేవలందిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు పతాక దినోత్సవ నిధి సేకరణ చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివరామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన ఎన్నికల పరిశీలకులు

**ఖమ్మం జనవరి 29 ప్రభాతవార్త:**

గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం పురపాలక ఎన్నికల సాధారణ పరిశీలకులు, టిజిఐఐసి ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి ని కలిసి పూలమొక్కను అందించారు.






# భక్తులకు అన్నదానం భేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 29 :



మణుగూరు మండలంలోని శ్రీ సమ్మక్క,సారలమ్మమినీ మేడారం జాతర తోగ్గడెం గ్రామంలో మణుగూరు వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం కార్యక్రమాన్న నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని రెండవ రోజు గురువారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామ చందర్ ప్రారంభించి మాట్లాడారు . ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, సభ్యులు, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు సింగరేణి సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. తొలుత అయన అన్నదాన కార్యక్రమాన్ని వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటెశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా రమేష్, పెండ్యాల విజయ భాస్కర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ట్రెజరర్ సూర్యం, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కడవెండి విశ్వనాథ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, ఎలుగూరి నగేష్, పల్లెర్ల చంద్రశేఖర్, దారా నీరజ్, నరేంద్రుల హేమంత్, జల్ది శ్యామ్, పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, దారా మల్లికార్జున రావు, ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి రాము, శివకామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ దోసపాటి నాగేశ్వరరావు, రోజా రాణి, పిచ్చేశ్వరరావు, వాసవీక్లబ్, ఆర్యవైశ్య ప్రతినిధులు బండారు నర్సింహారావు, ధర్మారావు, చిత్తలూరి రమేశ్, మోహన్ రావు, అశ్వాపురం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు స్వరాజ్యరావు, రేపాక వెంకన్నసందీప్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసిన సర్పంచ్ ఉషారాణి

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 29;

అశ్వాపురం మండలం చింతిర్యాల పంచాయితీ లో పలు సమస్యల పరిష్కారానికై సర్పంచ్ ఏనిక ఉషారాణి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లులు,సీసీ రోడ్లు మంజూరు చేయాలని వారు కోరారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమములో వార్డు సభ్యుడు కాక రమేష్, మాజీ ఎంపీటీసీ ఏనిక రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనిక రాజా రమేష్,కురసం శివ, తాటి నరసింహారావు కొత్త శ్రీను,బొర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటమి ఎరుగని నారీమణి

- నాలుగోసారి గెలుపే లక్ష్యంగా ముందుకు
- సేవ, నిజాయితీయే ఆమెకు కొండంత అండ
- 9వ వార్డు నుంచి ఉత్సాహంగా "రేళ్ల నాగలక్ష్మి" నామినేషన్
- ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుండి బరిలోకి న్యూ డెమోక్రసీ అభ్యర్థిని
- సేవే పెట్టుబడిగా ముందుకు సాగుతున్న "సత్యం హోటల్" కుటుంబం

**ఇల్లందు, జనవరి 29, ప్రభాతవార్త:**

ప్రస్తుతం ఎన్నికలంటే బలం,బలగం, ధనం ఉండాలన్న విషయం తెలిసింది. ఎన్నికల బరిలో నిలబడే వ్యక్తి సర్వ సాధారణంగా ఓటర్లను ఆకర్షించేందుకు అనేక థాయిలాలతోపాటు ఓటుకు నోటు ఇవ్వాల్సిన పరిస్థితి దాపురించింది. పోటీని బట్టి ఓటునోటు మారిపోతుంది. ఇదంతా ఒక ఎత్తు అయితే ఇటీవల కాలంలో ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రచారం సాగిన రోజులు ఆడపడుచులకు చీరలు వాయినాల్లు.. మగవారికి మద్యం మొక్క తాయిలాలుగా అందిస్తుండడం చెప్పుకోదగ్గ విషయం. కొంతమంది తెలివిగా తమకు ఉన్న బలంతో ముందస్తుగా నామినేషన్లు వేస్తూ అనంతరం కొంత డబ్బు తీసుకొని నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం పరిపాటుగా కొనసాగుతుంది. ఇలా ఎంత డబ్బు ఖర్చు పెట్టినా ఆశించిన ఫలితం కొంతమందికి నిరాశ మిగులుస్తోంది. కానీ అందుకు భిన్నంగా ఇల్లందు మున్సిపాలిటీకి చెందిన 9వ వార్డు న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి రేళ్ళ నాగలక్ష్మి ్మ మూడు పర్యాయాలు వార్డు కౌన్సిలర్ గా గెలిచింది. ఇప్పుడు నాలుగో సారి సైతం ప్రజాదరణ తో గురువారం నామినేషన్స్ వేసింది. మొదలైంది. ఇప్పటికే ఈ వార్డు నుండి వరుసగా మూడు సార్లు కౌన్సిలర్గా విజయం సాధించి "హ్యాట్రిక్" నమోదు చేసిన ఆమె, ఇప్పుడు నాలుగోసారి గెలుపే లక్ష ్యంగా బరిలోకి దిగారు.

## - సేవలో సాటిలేని "సత్యం హోటల్"

ఇల్లందు పట్టణంలో ఖిసత్యం హోటల్ఖి అంటే తెలియని వారుండరు. కేవలం వ్యాపారమే కాకుండా, ఆ కుటుంబం చేస్తున్న నిశ్శబ్ద సేవలు పట్టణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. "కుడి చేయి చేసే సాయం ఎడమ చేతికి తెలియకూడదు" అనే నానుడిని నిజం చేస్తూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సత్యం హోటల్ వారు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలుస్తున్నారు. తమ వద్దకు వచ్చే ప్రతి వ్యక్తికీ ఆత్మీయతతో సాయం చేసే వీరి గుణమే రేళ్ల నాగలక్షి ్మని మూడు సార్లు వరుసగా గెలిపించిందని వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు.



## - ఉత్సాహంగా నామినేషన్ కార్యక్రమం

గురువారం ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా కార్యకర్తలు, మద్దతుదారుల మధ్య నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. న్యూ డెమోక్రసీ పతాకాలను చేతబూని కార్యకర్తలతో నామినేషన్ వేశారు. గత మూడు విడతలుగా వార్డు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాగలక్షి ్మ, ఈసారి కూడా ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "ప్రజల సేవ చేయడమే మా కుటుంబ లక్ష ్యం. రాజకీయ పదవి కేవలం సేవ చేయడానికి ఒక సాధనం మాత్రమే. వార్డు అభివృద్ధి కోసం, పేద ప్రజల గొంతుకగా నిలవడానికే ఈసారి కూడా పోటీ చేస్తున్నాను."

## - నీతి నిజాయితీ సేవా గుణమే పెట్టుబడి

మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి తన గెలుపు కోసం మంది మార్బలం ధనంతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గెలుపు కోసం నానా తంటాలు పడుతూ ప్రచారహోరూతో ఓటర్ల చెవులను గిల్లుమనిపిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పార్టీల భారీగా అభ్యర్థులు , ఇండిపెండెంట్ అభ్యర్థులు శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తవునుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ వార్డులలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో తొమ్మిదో వార్డు నుంచి హేమాహేమీలు ఎందరు ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం న్యూ డెమోక్రసీ అభ్యర్థి రేళ్ళ నాగలక్షి ్మ నీ గెలిపించేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇటువంటి హార్భావం లేకుండా సాధారణ వ్యక్తిగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయడం ఆమె సహజత్వానికి నిదర్శనమని చెప్పొచ్చు. ఒకవైపు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హోటల్ ను నిర్వహిస్తూ మరోవైపు వార్డులో ఎవరికి కష్టం వచ్చినా ముందుండే విధంగా గత 15 ఏళ్లుగా కౌన్సిలర్ గా తనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం సత్యం హోటల్ కుటుంబానికి దక్కింది. నాలుగో పర్యాయం సైతం బరిలో ఉన్న రైళ్ల నాగలక్షి ్మ గెలుపు నల్లేరు మీద నడకే అన్న చందంగా మారింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సీట్ నోటీసులు ఇవ్వడం సరికాదు

**ఇల్లందు, జనవరి 29, ప్రభాతవార్త:**



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇవ్వడం సరి కాదని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలబెట్టి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కొట్లాడి సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్ అని, సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకోని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్ దే అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడికి అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం విచారణల పేరుతో కేసీఆర్ పై సీట్ నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనమని ఆరోపించారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చేరపలేరని గుర్తు చేశారు.

# ఇల్లందులో ఎన్నికల జోరు

- రెండో రోజే "నామినేషన్ల" హోరు!
- మొదటి రోజు "ఒక్కటే"..
- మరుసటి రోజే "88" నామినేషన్లు
- ప్రశాంతంగా నామినేషన్ల పర్వం
- పోలీస్ బందోబస్తు మధ్య ప్రక్రియ

**ఇల్లందు, జనవరి 29 ప్రభాతవార్త:**







ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ రెండో రోజునఅనూహ్య మలుపు తీసుకుంది. బుధవారం నామినేషన్ల తొలి రోజున కేవలం ఒక్క అభ్యర్థి మాత్రమే ముందుకు రాగా, గురువారం నాటికి సీన్ పూర్తిగా మారిపోయింది.అభ్యర్థులు, వారి మద్దతుదారులతో నామినేషన్ కేంద్రాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఒకే రోజు ఏకంగా 88 నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఏర్పాట్లు ఇలా..అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తం 3 కేంద్రాలలో 8 టేబుల్స్ను ఏర్పాటు చేసి నామినేషన్లను స్వీకరించారు. గడువు ముగిసే వరకు అభ్యర్థుల తాకిడి కొనసాగుతూనే ఉంది. పోలీస్ పహారాలో నామినేషన్ల కేంద్రాలుఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. డీఎస్పీ వెంకన్న బాబు స్వయంగా పర్యవేక్షి ంచగా, సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద బందోబస్తునిర్వహించారు. శాంతిభద్రతల దృష్ట్యా నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ నిఘా పెంచారు.మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా భారీగా నామినేషన్లు వేస్తుండటంతో ఇల్లందులో పొలిటికల్ హీట్ పీక్స్కు చేరింది.

# ఆడపిల్లల సంరక్షణ భద్రతపై అవగాహన సదస్సు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల పైన, ఆడపిల్లల సంరక్షణ, భద్రత అంశాల పైన బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల లో ప్రిన్సిపాల్ వెంకట గీతా జ్యోతి అధ్యక్షతన గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులోమిషన్ శక్తి స్కీమ్ - బి బి బిపి- బాల్య వివాహ ముక్త భారత్ ప్రత్యేక అవగాహనా కల్పించారు.బాల్య వివాహ నిషేధ చట్టం - 2006,బాలల హక్కులు, సోషల్ మీడియా పై అవగాహన,బేటీ బచావో బేటీ పడావో, లింగ సమానత్వం, ఫోక్సో చట్టం, అమ్మాయి విద్య ప్రాధాన్యం సేఫ్ టచ్, అన్సేఫ్ టచ్, బాల, మహిళల అక్రమ రవాణా,బాల కార్మిక నిషేధ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం కల్పించే కొన్ని హెల్ప్ లైన్ల వివరాలను వెల్లడించారు. టోలు ఫ్రీ హెల్ప్లైన్ నంబర్లు వయోవృద్ధుల హెల్ప్ లైన్14567,మహిళల హెల్ప్లైన్ - 181,చైల్డ్ హెల్ప్లైన్ - 1098,సైబర్ క్రైమ్ - 1930,పోలీస్ నంబర్ - 100 ల ద్వారా సమాచారం ఆయా సందర్భాలను బట్టి అందించాలని వివరించారు.బాల్యవివాహాల నిషేధ చట్టం-2006 ప్రకారం, అమ్మాయి 18 సంవత్సరాలు, అబ్బాయి 21 సంవత్సరాలు పూర్తికాకముందే వివాహం జరిపితే కలిగే నష్టాల గురించి, అలాగే, బాల్య వివాహాలను నిరోధించడం ద్వారా పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ఎలా సహాయపడుతుందో కూడా వివరించారు. అదేవిధంగా, చట్టం ఉల్లంఘించి బాల్యవివాహాలు జరిపిన పక్షంలో బాల్య వివాహం జరిపించిన వారు దానికి ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని శిక్షలు గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ఈడబ్ల్యు జిల్లా మిషన్ సమన్వయకర్త కె.సంతోష రూప, జెండర్ స్పెషలిస్ట్ ఎస్.సౌజన్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# "సర్వజ్ఞ" కళాశాలలో ఘనంగా ప్రేరణ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 29, ప్రభాతవార్త:**






సర్వజ్ఞ కళాశాలలో విద్యార్థుల ప్రేరణ 2026 పేరుతో కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ వై. రాజేశ్వర్ రావు సర్వజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , డైరెక్టర్ కె. నీలిమ , అకాడమిక్ డీన్, ఫిజిక్స్ హెచ్ ఓ డి జి.జనార్దన్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వై. రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా విద్యార్థి ధశలో అత్యంత కీలకమైనది అని, మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, క్రమశిక్షణతో కూడిన అభ్యాసము, అనుభవజ్ఞులయిన అద్యాపకుల పర్యవేక్షణలో అ లక్ష్యాలను సుల్నభగా చేరుకోవచ్చుఅని తెలిపారు. ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె. నీలిమ , అకాడమిక్ డీన్ ఫిజిక్స్ జనార్ధన్ , కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారు

**మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్కక్షపూరితంగా**

**ఫోన్ టాపింగ్ పేరుతో వేధింపులు..**

**మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు రాబోయే మున్సిపల్**

**ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు తథ్యం..**

**ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు**

వైరా టౌన్ జనవరి 29 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఎం కైవసం చేసుకొనేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల కార్డును ఆయన ఆవిష్కరించారు. గురువారం వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ మహాలక్షి శ్రీ, కళ్యాణ లక్షి శ్రీ, నిరుద్యోగ బృతి, విద్యార్థులకు స్కూటీలు వంటి ఉత్త హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని 25 నెలల కాలంలో ఇచ్చిన 6 గ్యారంటీల్ని పక్క ఉచిత బస్సు తప్ప మిగతా హామీలు ఒకటి కూడా నెరవేర్చడం లేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఇంటింటికి బాకీ కార్డు ఇచ్చి ప్రచార నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని అభివృద్ధిలో శూన్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఇప్పటికీ నిర్వహిస్తున్నారని అంతకుమించి రాష్ట్ర అభివృద్ధిలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు. అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే తెలంగాణ లోని ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో ఉందని. అవి అభివృద్ధి పనులు నిర్వహిస్తుందని 100 కోట్ల అభివృద్ధి నిధులతో వైరా మున్సిపాలిటీని సుందర మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు కేసిఆర్ బాటలు వేశారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కేసిఆర్ పై తిట్ల పురాణం సిగ్గుచేటని స్థాయిని మించి మాట్లాడటం తగదని అన్నారు. వైరా మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.ఎమ్మెల్సీ తాత మసూదన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే టిఆర్ఎస్ అని టిఆర్ఎస్ కు సిపిఎం కు ఓటు వేసి వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రావతి, మంజుల మదన్ లాల్, లకావతగిరి బాబు, బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు, వనమా విశ్వేశ్వరరావు, కట్ట కృష్ణార్జునరావ్, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, కామినేని శ్రీనివాసరావు, కట్ట స్వరూప రాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,






## పొన్నెకల్లు లో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ భూమిక

కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్ కర్యాద కుంటలో ఉపాధి హామీ పనులనుసర్పంచ్ గుగులోత్ భూమిక గురువారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా భూమిక మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు పను లు లేక ఇబ్బందులు పడుతున్న వారం తా చెరువు పనిలో పాల్గొని ప్రభుత్వ కొల తలు ప్రకారం పని చేసినట్లయితే అధిక మొత్తంలో వేతనం పొందుతారని, గ్రా మంలో కూలీలందరూ 100 రోజుల పని దినాలు వినియోగించుకోవాలని కోరారు. కూలీలు చేస్తున్న పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ను ఉంచాలని స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కా ర్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల వసంత రావు,పంచాయతీ కార్యదర్శి వసంత, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజ ల నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్,నాగండ్ల వెంకటేశ్వరరా వు, పంచాయతీపాలకవర్గ సభ్యులు, ఆలేటి కిరణ్, వల్లభనేని అప్పారావు, గింజల వీరారెడ్డి, బాబు, సుందర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్,సీనియర్ మేట్ గోపికృష్ణ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ లో రెండవ రోజు 60 నామినేషన్లు.

వైరా టౌన్ జనవరి 29 ప్రభాతవార్త

వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన రెండు రోజు నామినేషన్లు పర్వంకొనసాగింది. వివిధపార్టీనుంచిఆశవాహులందరూ నామినేషన్లను ముందుగా సమర్పించారు బిఆర్ఎస్, సిపిఎం కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా 60 మంది నామినేషన్లు దాఖలు చేశారు నామినేషన్లు కేంద్రాలను మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు పవన్ పరిశీలించారు నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆశావాహులు ఎక్కువగా కావడంతో ఎవరికి వారు ఒంటరిగా నామినేషన్లు దాఖలు చేశారు కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఎవరికీ బి ఫారంలుఅధిష్టానంప్రకటించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కో వార్డుకి ముగ్గురు చొప్పున నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు బిఆర్ఎస్ కౌన్సిలర్స్ నామినేషన్స్ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ఎంపీ నామానాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాతా మధు హాజరయ్యారు బీఆర్ఎస్ పార్టీ మొదటి విడతలో కొంతమంది అభ్యర్థులకు బి ఫారం లు కేటాయించారు టిఆర్ఎస్ పొత్తులో సిపిఎం పార్టీకి కొన్ని వార్డులు కేటాయించడంతో సిపిఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు మొత్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల కోలాహలం ఏర్పడింది ఎలాంటి అవాంఛనీయ సంఘటన పోలీసులు 144 సెక్షన్ విధించారు



# యూరియా మోతాదుకు మించి వాడితే ముప్పే...

**యూరియా ఎక్కువ వాడితే రైతుకే నష్టం..**
**యాప్ బుకింగ్ తో యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుంది.**
**ప్రభాత వార్తతో మండల వ్యవసాయశాఖ అధికారి నరసింహారావు.ముఖా ముఖి.**

ఏన్కూరు,జనవరి 29, ప్రభాతవార్త :

యూరియాను మోతాదుకు మించి వాడితే నేలసారం..దెబ్బతింటుందని మం డల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు వెల్లడించారు. మండల కేంద్ర మైన ఏనుకూరులో ప్రభాత వార్తతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. యూ రియాను మోతాదుకు మించి వాడ కూడదని ఆయన రైతులకు సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల నేలపై పడే ప్రభావాలను శాస్త్రవేత్తలు తె లిపిన నష్టాలను ఆయన వివరించారు.

**భూసారం తగ్గుదల :**

యూరియా అధిక వినియోగం వల్ల నేల సారం తగ్గిపో తుంది. దీనిని శాస్త్రవేత్తలు..పుడమి తల్లి..నిస్సారంగా మారిపోతుందని అభి వర్ణించారు.

నేల ఆమ్లీకరణ :

యూరియా నేలను ఆంగ్లంగా మారుస్తుంది. ఇది దీర్ఘకాలం లో పంట దిగుబడిని ప్రభావితం చేస్తుంది.

**పోషకాల అసమతుల్యత :**

నత్రజని అధికంగా వాడటం వల్ల నేలలోని ఇతర ముఖ్యమైన పోషకాలు (భాస్వరం..పొటాషియం వంటివి) మొక్కలకు అందు బాటులో లేకుండా పోతాయి. దీనితో పోషకాల అసమతుల్యత ఏర్పడుతుం ది. పంట దిగుబడి..నాణ్యతపై ప్రభావాలు దిగుబడి తగ్గిపోవచ్చు. ఎక్కువ యూరియా వాడితే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం సరికాదు.

**సేంద్రియ వ్యవసాయం:**

సూక్ష్మ పోషకాలను ఉపయోగించడానికి రైతులకు దృష్టి పెట్టాలి. దీనివలన నేల సారవంతంగా ఉంటుంది. మండలంలో గత



వానాకాలం లో పత్తి ప్రధాన పంటగా 15.వేల 130 ఎకరాల లో సాగు చేయగా.. ప్రస్తుత యాసంగి సీజన్లో వరి పంట సుమారు 4.వేల700 ఎకరాలలో సాగు..యూరియాను వాడే విధానాలు..వరిసాగులో యూరియాను ఒకేసారి కాకుం డా వివిధ దశల్లో అందించడం వలన పంటకు అవసరమైన నత్రజని సక్రమం గా అందుతుంది. మరియు ఎరువు వృధా కాదు. 2026 నాటికి అందుబాటు లో ఉన్న వ్యవసాయ సిఫారసుల ప్రకారం వరిలో యూరియాను మూడు లే దా నాలుగు దశలుగా విభజించి వేయాలిఏరియా అందించే ప్రధాన దశలు..మరియు సమయాలు ఇక్కడ ఉన్నాయి.

**మొదటి దఫా :(బాసల్ డోస్) :**

నాట్లు వేస్తున్నప్పుడు లేదా నాట్లు వేసిన వారం లోపు వేయాలి. మొత్తం సిఫా రసు చేసిన యూరియాలో సుమారు వన్ బై థర్డ్ వంతు లేదా..సగం భాగాన్ని కాంప్లెక్స్ ఎరువులుతో కలిపి వేస్తారు.

**రెండో దఫా :(పిలకలు వచ్చే దశ ) :**

నాట్లు వేసిన 20..25 రోజులకు పిలకలు వస్తున్న సమయంలో వేయాలి. ఈస మయంలో యూరియా వేయడం వల్ల ఎక్కువ పిలకలు రావడానికి సహాయ పడుతుంది.

**మూడవ దఫా:(అంకురం వచ్చే దశ ):**

నాట్లు వేసిన 45..50 రోజులకు వరి పొట్ట దశకు ముందు వేయాలి. ఇది గింజ లు బాగా నిండటానికి మరియు దిగుబడి పెరగడానికి తోడ్పడుతుంది.

**ముఖ్యమైన జాగ్రత్తలు :**

యూరియా వేసేటప్పుడు నీటిని తగ్గించి తేమ మాత్రమే ఉండేలా చూసి..ఎ రువు వేసిన 2448 గంటల తరువాతే మళ్లీ నీరు పెట్టాలి. ఎరువును



చల్లేట ప్పుడు వేప నూనెను పూసిన యూరియా వాడటం వల్ల నత్రజని వృధా కాకు ండా.. మొక్కకు ఎక్కువ కాలం అందుతుంది. చల్లని వేళ్లలో లేదా సాయంత్రం వేళ్లలో యూరియాను వాడటం ఉత్తమం.

**ఖరీఫ్ లో యూరియా కొరతతో ఇబ్బంది పడే రైతులకు ఊరట..**

ఖరీఫ్ లో యూరియా కొరతతో ఇబ్బంది పడే రైతులకు ఊరటనిస్తూ.. తెలం గా ణ ప్రభుత్వం ఫెర్టిలైజర్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులు తమ పంట కు అవసరమైన యూరియాను సులభంగా బుక్ చేసుకోవచ్చు. పారదర్శకంగా ఎరువులు అందేలా.. అక్రమాలను అరికట్టేందు కు ఈ చర్యలు తీసుకుంటున్నారు. వరి..చెరుకు. .మిరప వంటి పంటలకు ఎక రానికి నిర్దిష్ట పరిమితితో యూరియాను బుక్ చేసుకోవచ్చు.

**ఏ పంటకు..ఎన్ని బస్తాలు..**

వరి పంట సాగు చేసే రైతులు..ఎకరానికి రెండు బస్తాలు యూరియాను బుక్ చేసుకోవచ్చు. మిరప..చెరుకు..మొక్కజొన్న పంటలసాగు చేస్తున్నట్ల యితే..ఎ కరానికి ఐదు బస్తాల వరకే బుక్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నా రు. అంతకుమించి బుక్ చేసుకోలేరు. 24 గంటల్లోగా తీసుకోకపోతే అది రద్దు అవుతుందని తెలిపారు. ఈయాప్ బుకింగ్ విధానం వల్ల యూరియా పంపిణి లో పారదర్శకత పెరుగుతుందని..అర్హులైన రైతులకు మాత్రమే ఎరువులు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తుందని ఆయన అన్నారు.

## రెండు మున్సిపాలిటీల్లో అన్ని వార్డులకు బిజెపి పోటీ...

**- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి..**

సత్తుపల్లి జనవరి 29 ప్రభాతవార్త:

సత్తుపల్లినియోజకవర్గంలోవచ్చే నెలలో జరగనున్న సత్తుపల్లి, కల్లూరు, మున్సిపాలిటీల లో అన్ని వార్డులకు బిజెపి పార్టీ తరఫున అభ్యర్థులను రంగంలోకి దించి పోటీలో ఉంటామని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు గురువారం పత్రికలకు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల ప్రారంభం కాగానే రెండు సంవత్సరాల నుంచి గుర్తుకురాని సమస్యలు ఇప్పుడు గుర్తుకు వచ్చి మరొకసారి ప్రజల్ని మోసం చేయడానికి హడావుడి అభివృద్ధి పనులు చేస్తూ గుంతల రోడ్లకు మరమ్మత్తులు చేయడం డ్రైనేజీల చేయడం బస్తీల్లో వాటర్ ట్యాంకులు నీళ్ల సరఫరా చేయడం వంటి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది అని ఆయన ఆరోపించారు.ఇన్ని రోజులు ప్రజలను గాలికి వదిలేసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడానికి మరొకసారి ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడగటానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది అని ఆయన అన్నారు. సత్తుపల్లి



నియోజకవర్గంలోని కల్లూరు సత్తుపల్లి మున్సిపాలిటీలలో భారతీయ జనతా పార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేసి సాధ్యమైన ఎక్కువ వార్డులు గెలుచుకోబోతుందని ఈ సందర్భంగారామలింగేశ్వరరావు అన్నారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీలో 8 సత్తుపల్లిలో ఆరు వార్డులకు నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని నేడుమిగతా వార్డులకు నామినేషన్ల ప్రక్రియ పూర్తిచేస్తామనిరామలింగేశ్వర అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ దొంగల సత్యనారాయణ హో కన్వీనర్ వెంకట్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు పట్టణ మండల అధ్యక్షులు బానోత్ విజయ్, సాలి శివ జిల్లా కార్యదర్శి, సురేందర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ,జొన్నలగడ్డ నరేష్ సీనియర్ నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీల్లో నామినేషన్ల కోలాహలం...

**- పోటాపోటీగా నామినేషన్లు వేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు...**

**- సత్తుపల్లిలో 59, కల్లూరులో 76 నామినేషన్లు...**

**- నేటితో ముగియనున్న నామినేషన్ల ఘట్టం..**

సత్తుపల్లి జనవరి 29 ప్రభాతవార్త:





మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వంరెండో రోజైనగురువారంసత్తుపల్లి ,కల్లూరు, మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల నుండి పోటా పోటీగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. రేపటితో నామినేషన్ల ఘట్టం ముగియ నుండటంతో గురువారం ప్రధాన పార్టీలకు చెందిన వారు పోటా పోటీగా నామినేషన్ లు దాఖలు చేయడం జరిగింది.సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులు గాను, కల్లూరు మున్సిపాలిటీలోని 20 వార్డులకు గాను వచ్చే నెల 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల రెండో రోజు సత్తుపల్లి మున్సిపాలిటీలో 59 నామినేషన్లు దాఖలు కాగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 22, నామినేషన్లో దాఖలు చేయగా, బిఆర్ఎస్ పార్టీ నుండి 25 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బిజెపి పార్టీ నుండి 5 నామినేషన్ లు దాఖలుగా తెలుగుదేశం, సిపిఎం నుంచి చెరొక నామినేషన్ లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా ఐదుగురు నామినేషన్లు వేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే నరసింహ తెలిపారు.నూతనంగా ఏర్పాటైన కల్లూరు మున్సిపాలిటీకి 20 వార్డులు గాను తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల కు చైర్మన్ పీఠం ఎస్టీ జనరల్ కేటాయించారు. నామినేషన్ల ఘట్టం రెండో రోజైన గురువారం రోజు అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు పోటా పోటీగా నామినేషన్ల దాఖల చేయటం జరిగింది. 76 నామినేషన్ల దాఖలు గాక అధికార కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థులు 24 నామినేషన్ లు దాఖలు చేయగా, బిఆర్ఎస్ పార్టీ నుండి అభ్యర్థులు 42 నామినేషన్ల దాఖలు చేయగా, బిజెపి పార్టీ నుండి అభ్యర్థులు ఏడుగురు నామినేషన్లు దాఖలు చేయగా, జనసేన పార్టీ నుండి ఇద్దరు, స్వతంత్రంగా ఒక వ్యక్తి నామినేషన్ దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి తెలిపారు.

**- అభ్యర్థులను ఖరారు చేయని పార్టీలు...**

నియోజకవర్గంలో వచ్చే నెల 11వ తేదీన జరగనున్న సత్తుపల్లి ,కల్లూరు, మున్సిపాలిటీ ఎన్నికల గాను ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన వారు నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిన ఉండటంతో అభ్యర్థులు ఆయా పార్టీలు డిక్లేర్ చేయకపోవడంతో ఒక్కొక్క వార్డుకు ఆయా పార్టీల నుంచి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున నామినేషన్లు దాఖలు చేయటం జరిగింది. పార్టీ గుర్తులపై జరుగుతున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అధిష్టానం వర్గానికి ఎంపిక చేయటం కాస్త తలనొప్పిగా తయారైంది. అయినప్పటికీ ప్రజల్లో గుర్తింపు ఉండి ఆర్థిక, అంగ్లబలం, తోపాటు సేవ చేసే గుణం ఉన్న గెలుపు గుర్రాలను సర్వేల ఆధారంగా సిద్ధం చేసుకుని ఉంచారు. ఈ మేరకు రెండు రోజులలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందినవారు ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా జరగనున్నాయని రాజకీయవర్గాలు ఎర్కొంటున్నాయి.

## ఓటర్లనుప్రసన్నం చేసుకుంటున్నా కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు....

సత్తుపల్లి జనవరి 29 ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీకి వచ్చే నెల 11వ తేదీన నాలుగో సారి జరుగుతున్న ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని ప్రతిష్టాత్మంగా తీసుకొన్నాయి. నామినేషన్ల ఘట్టం ఇంకా పూర్తికాకుండానే ఇరు పార్టీలు కు చెందిన వారు మొదటి రోజు నామినేషన్లు దాఖలు చేసిన వారు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి గురువారం నుంచి రంగ ప్రవేశం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి



దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆశీస్సులతో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 22వ వార్డుకు నామినేషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు కమలపాషా సతీమణి ఎండి రెహనా బేగం వార్డులో కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల కాలంలో మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.అలాగే మున్సిపాలిటీలోని మూడో వార్డులో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీస్సులతో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ సతీమణి బీఆర్ఎస్ పార్టీ నుండి మూడో వార్డు కౌన్సిలర్గా నామినేషన్ వేసిన కూసం పూడి మాధురి గత ప్రభుత్వంలోమున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు విలువైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామని వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయమని మాధురిఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.

## సీసీ రోడ్డుకి శంకుస్థాపన చేసిన సర్పంచ్ ఫక్రుద్దీన్...

సత్తుపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:

మండల కేంద్రమైవేంసూరు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల సహాయ సహకారాలతో మంజూరు చేసిన సీసీ రోడ్ల కు వేంసూరు గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ గురువారం శంకుస్థాపన చేశారు. వేంసూరు గ్రామంలో రావి ప్రసాద్ ఇంటి నుండి గొల్ల బజార్ మీదుగా శివాలయం వరకు సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ దుగ్గిరాల అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్, ఉప సర్పంచ్ ఏడుకొండల,



మొరంపూడి భాస్కరరావు, బొంతు భాస్కర్ రావు, మల్లెల నరసింహ స్వామి, కిన్నెర లాజరు, చల్లగుల్ల రాములు, కాటా సత్యం పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిలో రెండో రోజు నామినేషన్ల పర్వం

కల్లూరు, జనవరి 29, ప్రభాతవార్త:

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం శ్రీ శక్తి భవనలో, రైతు వేదికలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు హోరాహోరీగా రెండో రోజు,బిఆర్ఎస్, స్వతంత్ర, కాంగ్రెస్ పార్టీ బీజేపీ, అభ్యర్థులు 1, నుండి 20 వార్డుల వారిగా మొత్తం 76 నామినేషన్లు దాఖలైనట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ సిబ్బంది ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు కౌన్సిలర్ గా పెద్ద బోయిన లక్ష్మీ మనరసింహరావు (కాంగ్రెస్ పార్టీ) నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.



## మండాలపాడు చర్చికి సీలింగ్ పనులు పూర్తి

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్**



**పెనుబల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** మండాలపాడు నూతన గ్రామ సర్పంచ్ గాయం రమేష్ఎ న్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ,తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండాలపాడు పాత కాలనీలోని లైట్ హౌస్ బాపిస్ట్ చర్చికి సంబంధించి గతంలో ఇచ్చిన మాట ప్రకారం, సుమారు 50 వేల రూపాయల వ్యయంతో చర్చి సీలింగ్ పనులను ఆయన పూర్తి చేయించారు. లైట్ హౌస్ బాపిస్ట్ చర్చి 25వ మందిర ప్రతిష్టా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరాధనలో సర్పంచ్ గాయం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నూతన హంగులతో సిద్ధమవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చర్చి ప్రతిష్టా వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదరులకు, సంఘస్తులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చికి సీలింగ్ చేయించి అభివృద్ధికి తోడ్పడినందుకు గాను, చర్చి పాస్టర్ దాసరి నతానియేలు , సంఘస్తులు సర్పంచ్ గాయం రమేష్‌ను, కాంగ్రెస్ పార్టీ నాయకులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ క్షేమం కోరుతూ పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ పోతురాజు (కల్లూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్) తోట నాగేశ్వరరావు, పెండ్ర ఆదినారాయణ, యడవల్లి సుబ్బారావు (ఫీల్డ్ అసిస్టెంట్), యూత్ నాయకులు తడికమళ్ల శ్రీనివాసరావు, తడికమళ్ల మధు,పింగళి మహేష్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, చర్చి సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విజయవంతంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల స్టడీ టూర్

నేలకొండపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం జరిపిన ఇండస్ట్రియల్ స్టడీ టూర్ విజయవంతమైంది. ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సర బీ. కామ్, బి.ఎ, బి.ఎస్సి లైఫ్ సైన్స్ విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుమలగిరిలో గల ఇందు టెక్స్ టైల్స్, వేదాద్రి లోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంను, జగ్గయ్యపేట సమీపం లోని జయంతిపురం గ్రామంలో గల ది రామ్ కో సిమెంట్ ఫ్యాక్టరీని ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా విద్యార్థులు సందర్శించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు.ఇండస్ట్రీలో టూర్ లో విద్యా ర్థులు వారి భవిష్యత్ కు అవసరమైన వివిధ రకాల నైపుణ్యాలు, కర్మాగా రంలో జరిగే సిమెంట్ ఉత్పత్తి విధానం తదితర అంశాలు పై అవగాహన పెంచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి, ఐ.క్యు ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్ ఎస్. నారాయణస్వామి, డాక్టర్ జి .శ్రీనివాస్ కుమార్, డాక్టర్ ఎస్. శ్యామ్ ప్రసాద్, డాక్టర్ ఆర్. వెంకట్ రాజమ్, వై.నాగసుధ విద్యార్థులు పాల్గొన్నారు.




## కందాళ యూత్ పేరుతో తురక లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

### గ్రామంలో ఇది మూడవ స్వచ్ఛంద సేవా కార్యక్రమం.

తిరుమలాయపాలెం, జనవరి 29(ప్రభాత వార్త)

బిఆర్ఎస్ పార్టీ పాలేరు ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి 66వ పుట్టినరోజు సందర్భంగా బచ్చోడు గ్రామంలో పార్టీ అధ్యక్షుడు మరియు నాయకులు సమిష్టి నిర్ణయంతో!!కందాళ యూత్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారు. దానిలో భాగంగానే చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి రూ. 5000/ వేల ఆర్థిక సాహయం అందిస్తుండగా, ఆరో వార్డులో పది రోజు!!లక్రితం అనారోగ్యం కారణంగా మరణించిన తురక లింగయ్య దశదిన కర్మ జరుపుతున్న సందర్భంగా, ఆరో వార్డు ఇన్చార్జి అంగరేకుల ఉపేంద్ర ఆధ్వర్యంలో వారు కుటుంబాన్ని పార్టీ నాయకులు,గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. లింగయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ఎటువంటి ఆపద వచ్చినా, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పాలేరు ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. భవిష్యత్తులో తమ పిల్లల చదువు కొరకు ఎటువంటి అవసరం వచ్చిన పార్టీ ఆదుకుంటుందని భరోసాను కల్పించారు. కందాల యూత్ పేరుతో గ్రామంలో ఇది మూడవ స్వచ్ఛంద సేవా కార్యక్రమం.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జక్కుల యాదగిరి,వారు సభ్యులు గుజ్జ రామకృష్ణ, సందు రాజు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## హస్నాబాద్ డబుల్ బెడ్‌రూమ్ వాసుల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.

### నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ కొవ్వూరి పద్మాసత్తిరెడ్డి, ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ.

తిరుమలాయపాలెం,జనవరి 29(ప్రభాత వార్త)

హస్నాబాద్ గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో నివసిస్తున్న ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మా సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ నాయకత్వంలో 7వ వార్డులో నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులు గురువారం ప్రారంబించారు. ఈ కార్యక్రమం పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి సహకారంతో చేపట్టారు.మిషన్ భగీరథ నీరు అందని రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన గ్రామపంచాయతీ పాలకవర్గం, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ముందుకు వచ్చింది. గ్రామపంచాయతీ బోర్ల ద్వారా నీటిని డబుల్ బెడ్‌రూమ్ సమీపంలోని ట్యాంకుకు ఎక్కించే విధంగా నూతన పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టారు.ఈ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మా సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.నూతన పైప్‌లైన్ నిర్మాణం పూర్తయితే మిషన్ భగీరథ నీరు సరఫరా కాని రోజుల్లో కూడా హస్నాబాద్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ వాసులకు నిరంతర త్రాగునీటి సరఫరా అందనుండటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఇచ్చిన హామీలను అమలు చేస్తే ప్రజలు నమ్ముతారు.

### కందాళపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు ఉమ్ముతారు.

### మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న

*తిరుమలాయపాలెం, జనవరి 29(ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తే నమ్ముతారు తప్ప,హామీలను పక్కనపెట్టి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలకోసం ఇతరులపై అసత్య ప్రచారాలు చేస్తే మొహంపై ఉమ్ముతారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న మండిపడ్డారు. మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నైతికంగా గెలవలేక పాలేరు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పార్టీ మారుతున్నారనే అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.కనీస రాజకీయ విలువలు తెలియని కాంగ్రెస్ నాయకులు, అవగాహన లేని వ్యక్తులతో ఉపేందర్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తూ మరోసారి ప్రజలను మోసం చేసి మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, గతంలో ఇదేవిధంగా ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. అది ఇప్పటికీ, ఎప్పటికీ ప్రజలు కాంగ్రెస్ చేసిన మోసాన్ని మరువలేదని, ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల హృదయాలు గెలవాలి తప్ప, అసత్య ప్రచారాలు చేస్తే వాస్తవాలను గమనిస్తున్న ప్రజలు మొహాలపై ఉమ్ముతారని వీరన్న అన్నారు.కందాళ ఉపేందర్ రెడ్డి పాలేరు ప్రజలకు ఒక సేవకునిగా పనిచేస్తున్నారని, గతంలో 6 గ్యారంటీల పేరుతో ప్రజలు మోసపోయారు తప్ప, ఉపేందర్ రెడ్డిని ప్రజలు ఎప్పటికీ కాదనుకోలేదన్నారు. మళ్లీ ఇప్పుడు ఏ ఎన్నికలు పెట్టిన ఉపేందర్ రెడ్డి పై పోటీ చేసే వ్యక్తి ఎవరైనా సరే డిపాజిట్ కూడా దక్కదని వీరన్న హెద్దేవా చేశారు. ఎప్పటికీ కందాళ ఉపేందర్ రెడ్డి రాజకీయ జీవితమంతా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తోనినని వీరన్న స్పష్టం చేశారు.






## ఉచిత మెగా వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

నేలకొండపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మల్లారెడ్డి, నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీన నేలకొండపల్లి లోని గౌతమ్ స్కూల్ ఆవరణ నందు నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ పచ్చా తిరపతయ్య, సెక్రెటరీ గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, క్యాంపు చైర్మన్ మచ్చా రఘుపతిరావు, క్యాంపు వైస్ చైర్మన్ గెల్లా జగన్ మోహన్ రావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లో వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. ఈ వైద్య శిభిరంలో స్త్రీ సంబంధిత వ్యాధులు గైనకాలజీ, గుండె సంబంధిత వ్యాధులు కార్డియాలజీ, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు గ్యాస్ట్రో ఎంట్రాలజీ, సాధారణ వైద్యం జనరల్ మెడిసిన్, క్యాన్సర్ ఆంకాలజీ లకు సంబంధించిన ఉచిత వైద్య సంప్రదింపులు చేస్తారని వారు చెప్పారు. అలాగే, బిపి, బ్లడ్ షుగర్ పరీక్షలు ఉచితంగా చేస్తారు. అంతేకాక, డాక్టర్ ల సూచనల మేరకు ఈ.సీ.జీ, 2డిఎకో, క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేస్తారని వారు చెప్పారు. ఈ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు.

## విజ్ఞానం వినోదానికి నిలయాలు గ్రంథాలయాలు

### లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి

కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:

విజ్ఞానం వినోదానికి నిలయాలు గ్రంథాల యాలని లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి అన్నారు.కామేపల్లి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గ్రంథాల య సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయం ద్వారా అందిస్తున్న సేవల ను, సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రాధా న్యతను, పుస్తక పఠనం వలన కలిగే ప్ర యోజనాలను ఆమె వివరించారు.అనం తరం మాట్లాడుతూ పుస్తక పఠనం మా నవాళి అభివృద్ధికి తొలి మెట్టు అన్నారు. పుస్తక పఠనం పట్ల మక్కువను పెంపొం దించుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరు గ్రం థాలయం సేవలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు.గ్రంథాలయ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల ప్రజా పరిషత్ సూపరిండెం ట్ తన్నీరు నరేంద్ర, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు,టైపిస్ట్ కాంత కుమారి,పంచాయతీ కార్యదర్శి ఆర్.నర సింహ,వ్యవసాయ విస్తరణ అధికారి పి. వేదిత, ప్రేమ్ సింగ్, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ తదితరులు పా ల్గొన్నారు.

## విజయ"లో టాస్క్ వర్క్‌షాప్ విజయవంతం..

కొణిజర్ల జనవరి 29 ప్రభాత వార్త:

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంగా మండల



పరిధిలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ సంస్థ టాస్క్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ప్రత్యేక వర్క్‌షాప్ గురువారం నాడు విజయవంతంగా నిర్వహించబడి ముగిసింది. వర్క్‌షాప్‌లో టాస్క్ ట్రైనర్ జి. అశోక్ కుమార్ నాయక్ విద్యార్థులకు ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్ జావా స్క్రిప్ట్‌తో ట్రైనింగ్, నూతన వెబ్‌సైట్ ,వెబ్ యాప్‌లను రూపొందించడానికి అవసరమైన హెచ్టిఎమ్ఎల్, సిఎస్ఎస్3పై సమగ్ర అవగాహనను ప్రాక్టికల్ ఆధారిత శిక్షణతో విద్యార్థులు అందించడంతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్క్‌షాప్ మూడవ రోజు విద్యార్థులు తమ స్వంత ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించడం జరిగింది.కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ ఆఫ్ ప్లేస్‌మెంట్ వైస్ ప్రిన్సిపల్ డా. ఆయేషా తరణం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య మాట్లాడుతూ, ఇలాంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల కెరీర్‌కు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా , డాక్టర్ పి. హరి ప్రసాద్ పలు విభాగాల అధిపతులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేవంటున్నారు...!

### ఆరోగ్య సంక్షోభంలో ప్రభావిత గ్రామాలు:...

### కేటీపీఎస్ ప్లైయాష్ కరకట్ట పునర్నిర్మాణంలో అంతా అక్రమమే...

### అక్రమ మట్టి దోపిడీపై ఆఫీసర్ కఠినం...

కొత్తగూడెం, జనవరి 29 ప్రభాతవార్త:

మా నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు... కేటీపీఎస్ ప్లై యాష్ కరకట్ట పునర్ నిర్మాణానికి సంబంధించిన టెండర్లు దాఖలు చేసిన పనులు మాత్రమే జరుగుతున్నాయి... ఎలాంటి అక్రమాలకు తావులేదు... అంటూ కేటీపిఎస్ అధికారులు స్పష్టం చేస్తున్న కానీ అక్రమ మట్టి దోపిడీ ఎలా జరుగుతోంది.?అధికారులు అనుమతులు ఇవ్వకపోతే దర్జాగా మట్టి దోపిడీ ఎలా చేస్తారు.? పనులు జరిగే సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షి ంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది... అయితే అధికారులు పర్యవేక్షి స్తున్న కానీ అనుమతులు లేకుండా మట్టి దోపిడీ ఎలా జరుగుతోంది.? ఆ ప్రదేశంలో తీస్తున్న మట్టి ఏమైపోతుంది.? సదరు గుత్తేదారు ఆ మట్టిని ఎక్కడ తరలిస్తున్నారు.? అనే అనుమానాలు ప్రజలలో రేకెత్తుతున్నాయి. అధికారులు అడిగితే తాము అనుమతులు ఇవ్వలేదని చెప్తున్నారు... మరి అక్రమంగా మట్టి దోపిడీ ఎలా జరుగుతుందంటూ నిలదీస్తున్నారు.

**అనుమతుల్లేకున్నా... అక్రమ మట్టి దోపిడీ ఎలా జరుగుతోంది...?**

తెలంగాణకు ఖివిద్యుత్ గుండెఖిగా పనిచేసే కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) వద్ద పెద్ద ఎత్తున చట్టవిరుద్ధమైన మట్టి దోపిడీ జరుగుతోందని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పవర్ స్టేషన్ యొక్క ప్రమాదకర ప్లైయాష్ నిల్వ చెరువు కరకట్టల పునర్నిర్మాణం పేరిట,అనుమతులు లేకుండానే భారీ మొత్తంలో మట్టి,ఇసుక,కంకరను అనుమతులు లేకుండా తరలిస్తున్నారు.



**ప్రభావిత గ్రామాలు: ఆరోగ్య సంక్షోభంలో!**

పవర్ ప్లాంట్ రాష్ట్రానికి 70 శాతం విద్యుత్ సరఫరా చేస్తు రాష్ట్రంలోని అన్ని నలుమూల జిల్లాల్లో వెలుగును నింపుతుంది. ప్రభావిత ప్రజలకు ప్రాంతాలకు మాత్రం నయం కాని రోగాలను తెచ్చిపెడుతుంది. ప్రభావిత ప్రాంతాల ప్రజల గోడు మాత్రం అధికారులకు కంటపడట్లేదు.దాని ప్లైయాష్ నిల్వ చెరువులు నిండిపోయి కొత్త సూరారం, పాత సూరారం, పాండురంగాపురం గ్రామాలపై విపరీతమైన పర్యావరణ,ఆరోగ్య సంక్షోభాన్ని రూపుమాపాయి.గాలితో కలిసిపోయే ప్లైయాష్ దుమ్ము ప్రజలలో శ్వాసకోశ, చర్మ వ్యాధులను వ్యాప్తి చేస్తోంది. గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు.

**పునర్నిర్మాణమా,లేక దోపిడీమా?**

ఈ సమస్యకు పరిష్కారంగా ప్లాంట్ యజమానులు కరకట్టల పునర్నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. కానీ వాస్తవం భిన్నంగా ఉంది: కరకట్ట ఎత్తు పెంచే పని కోసం అవసరమైన నిర్మాణ సామగ్రిని ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండానే సేకరిస్తున్నారు. భారీ 220 మిషన్లు మరియు 10 టిప్పర్ లారీలతో రాత్రింబవళ్ళు బండరాళ్ళను పగులగొట్టి, మట్టిని తోసివేస్తున్నారు. ఈ ప్రక్రియలో ఏర్పడే భూస్వల్పన,గుమ్మటాల ధ్వని ప్రాంతీయుల జీవితాలను దెబ్బతీస్తోంది.

**తహసీల్దారు షాకింగ్ స్పష్టీకరణ:**

"అనుమతులు ఇవ్వలేదు"ఈ అక్రమ కార్యకలాపాలపై పాల్వంచ మండల తహసీల్దార్ ధారా ప్రసాద్ స్పష్టమైన వ్యాఖ్యానం చేశారు.ఆయన,తన మండల పరిధిలో కేటీపీఎస్ యజమాన్యానికి గానీ, కాంట్రాక్టర్లకు గానీ మట్టి తోలకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు అని స్పష్టం చేశారు.ఈ మాటలు,పవర్ ప్లాంట్ ప్రాంతంలో జరుగుతున్నది పూర్తిగా చట్టవిరుద్ధమైన కార్యకలాపం కావడాన్ని సూచిస్తున్నాయి.

**అక్రమ మట్టి దోపిడీపై ఆఫీసర్ కఠినం...**

ఎవరికీ అనుమతి లేదుఖి కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) ప్లైయాష్ కరకట్ట పునర్నిర్మాణం పేరిట జరుగుతున్న అక్రమ మట్టి దోపిడీ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనింగ్ ఏజెన్సీ డిప్యూటీ డైరెక్టర్ దినేష్ స్పష్టమైన, కఠినమైన వ్యాఖ్యానం చేశారు.

## మరి అక్రమ మట్టి దోపిడీ ఎలా జరుగుతోంది...?



**పర్యావరణ విపత్తు దాపురించింది....!**

పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నదేంటంటే, ఈ విధమైన అనియంత్రిత కార్యకలాపాలు చుట్టుప్రక్కల ప్రాంతాల పర్యావరణ వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది జీవవైవిధ్యాన్ని నాశనం చేయడంతోపాటు, భూగర్భ జలాలను కూడా కలుషితం చేసే అవకాశం ఉంది.

**అరెస్టు చేయాలని డిమాండ్!స్థానిక ప్రజలు మరియు పర్యావరణ సంఘాలు ఈ విషయంలో తక్షణ చర్య కోరుతూ:!!**

స్థానిక పరిపాలన, పర్యావరణ శాఖ మరియు పోలీస్ అధికారులు వెంటనే పరిశీలన చేయాలి.!! అక్రమ మట్టి దోపిడిలో పాల్గొన్న కాంట్రాక్టర్లు మరియు లారీలపై కేసు నమోదు చేయాలి.!! పవర్ ప్లాంట్ అధికారులు పారదర్శకంగా పని చేపట్టి, అన్ని నియమాలను పాటించేలా చూడాలి అని డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చే కేటీపీఎస్, తన ప్లైయాష్ నిర్వహణలో పర్యావరణాన్ని మరియు ప్రజల ఆరోగ్యాన్ని హామీ చేయకుండా పనిచేస్తే, అది తీవ్రమైన విషయం. ఈ అక్రమ కార్యకలాపాలపై అధికారులు ఎలాంటి చర్య తీసుకుంటారో చూడాలి.

---

# లంచం ఇస్తేనే... డెత్ సర్టిఫికెట్

### కొడుపుంజులవాగు గ్రామపంచాయతీలో దారుణం

### తండ్రి మృతితో కుంగిన కుటుంబం

### డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు

### రైతు బీమా అడ్డంకిగా మారిన డెత్ సర్టిఫికెట్

పాల్వంచ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త:

అసలే ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉంది... ఆరుగాలం కష్టించి దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న రైతన్న మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం రైతుబీమాను ప్రవేశపెట్టి ఆదుకుంటుంది... ఆ బీమా డబ్బులు వస్తే తమకు ఆసరాగా ఉంటాయని ఆశించిన ఆ కుటుంబానికి పంచాయతీ అధికారుల రూపంలో చేదు అనుభవం ఎదురయింది. తన తండ్రి చనిపోయాడు.. తమకు డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని వేడుకున్నా కానీ సదరు పంచాయతీ అధికారులు పెడచెవిన పెట్టి మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. ఇదేమిటని అడిగితే తమకు లంచం ఇస్తే ఖచ్చితంగా సర్టిఫికెట్ ని చేతిలో పెడతామని అతి దారుణంగా మాట్లాడుతున్నారు. అధికారుల తీరుపై ఆ రైతు కుటుంబం మరింతగా కృంగిపోతుంది... పంచాయతి అధికారులు తీరుపై స్థానికృతి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కొడుపుంజులవాగు గ్రామపంచాయతీలో దారుణం...**

పాల్వంచ మండలంలో పంచాయతీ అవకతవకలు బట్టబయలు....ప్రజలకు సేవ చేయాల్సిన పంచాయతీ.. బాధిత కుటుంబానికి శిక్షగా మారిందా?గుడిలో దేవుడు వరమిచ్చినా..పూజారి ప్రసాదం ఇవ్వనట్టుగా గ్రామపంచాయతీ నిర్వాహకంమరణ వాంగ్మూలన సర్టిఫికెట్‌కు 'మొక్కుబడి' అడుగుతున్నారని రైతు ఆవేదన. పాల్వంచ మండల పరిధిలోని కొడుపుంజులవాగు గ్రామపంచాయతీలో చోటుచేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది.గుడిలో భక్తుడికి దేవుడు వరమిచ్చినా,పూజారి ప్రసాదం ఇవ్వనట్టుగా గ్రామపంచాయతీ నిర్వాహకం వ్యవహరిస్తోందని బాధిత రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది.కొడుపుంజులవాగు గ్రామానికి చెందిన భుక్యా బాలు / దువ్వ కాలం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన కుమారుడు భుక్యా సములు / బాలు,తండ్రి మరణానంతరం తండ్రి పేరిట ఉన్న సర్వే నెం. 81/13/2లోని 2 ఎకరాలు 24 గుంటల భూమికి పట్టా పాస్‌బుక్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన మరణ వాంగ్మూలన (డెత్) సర్టిఫికెట్ కోసం గ్రామపంచాయతీ అధికారులను సంప్రదించారు.అయితే,సంబంధిత అధికారులు "జేబు నిండితేనే సర్టిఫికెట్ చేతికి వస్తుంది" అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని రైతు వాపోతున్నారు.ముఖ్యంగా రైతు బీమా పథకానికి అప్లై చేసుకోవాలంటే అత్యవసరంగా అవసరమైన డెత్ సర్టిఫికెట్‌ను ఇవ్వడంలో ఆలస్యం చేస్తూ, మొక్కుబడి చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తాం అనే నయవంచనకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.తండ్రి చనిపోయిన బాధలో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలవాల్సిన గ్రామపంచాయతీ వ్యవస్థ,అదే కుటుంబానికి కంటతడి పెట్టించే విధంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంలో పంచాయతీ సెక్రటరీ మౌనం వెనుక దాగి ఉన్న నిజం ఏమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



**గ్రామపంచాయతీ అధికారుల తీరుపై ఆగ్రహం...**

ఇక గ్రామపంచాయతీలో లైటింగ్, శానిటైజేషన్, ట్రాక్టర్ మెయింటెనెన్స్, గుమస్తా, హెల్పర్ల జీతాలు, వంటి అంశాల్లోనూ వాస్తవాలు–అవాస్తవాలు ఉన్నాయా అనే విషయంపై సమగ్ర విచారణ జరగాలన్న డిమాండ్ వినిపిస్తోంది. పాల్వంచ మండల పరిధిలో బోర్డులు కూడా లేని గ్రామపంచాయతీలు ఎన్నో ఉండగా,అధికారులపై ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం శూన్యంగా మారుతోందని ప్రజలు వాపోతున్నారు.ప్రజా సేవ కోసం ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాలు.. ప్రజలను వేధించే కేంద్రాలుగా మారాయా? గ్రామసభలు నిజంగా జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో కలవరాన్ని రేపుతున్నాయి.జిల్లా అధికారులు స్పందించి,బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, కొడుపుంజులవాగు గ్రామపంచాయతీ వ్యవహారాలపై తక్షణమే విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

**ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా...**

నేను కొత్తగా బాధ్యతలు చేపట్టాను. ఈరోజే నా దృష్టికి వచ్చింది. ఈరోజే నాతో మాట్లాడారు. ఈ విషయంపై ఫాలోఅప్ చేసి సర్టిఫికెట్ వచ్చేలా చూస్తాం... గుమస్తాలకు కూడా ఆదేశాలు చేసాము. మరల తప్పిదం కాకుండా చూస్తాం. పంచాయతీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తాం...

